జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 272 విశాఖపట్నం | మంగళవారం 30 మే 2023 | 8 పేజీలు | వెల : 5.00

# కురుక్షేత్ర యుద్ధం-2024..

## ఎన్నికల టార్గెట్‌గా రెండు పార్టీలదీ ఒకే నినాదం..



అమరావతి: ఎన్నికలు ఏవైనా పార్టీలకు కీలకమే. నెగ్గడానికి అనేక ఎత్తుగడలు వేస్తాయి. కానీ.. ఇటీవల కాలంలో ఎలక్షన్స్ అంటే అర్థమే మారిపోయింది. గతానికి ఇప్పటికి పోలికే లేదు. గత నాలుగేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో వివిధ స్థాయిల్లో జరిగిన ఎన్నికలే నిదర్శనం. ఇక పార్టీల మధ్య అసలు సిసలు పోరంటే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలే. ఏపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. వాటికి ఇంకా నమయం ఉన్నప్పటికీ.. అధికారంలో ఉన్న వైసీపీ.. విపక్ష టీడీపీ తమ అమ్ముల పొదిలోని అస్త్రాలను ఒక్కొక్కటిగా బయటకు తీస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలు ఏపీలో కొత్త చరిత్ర సృష్టించాయి. అప్పటి వరకు అధికారంలో ఉన్న టీడీపీ కేవలం 23 స్థానాల్లో నెగ్గి ఘోర పరాజయాన్ని మూట గట్టుకుంటే.. వైసీపీ అంచనాలను మించి 151 సీట్లలో నెగ్గి రికార్డు నెలకొల్పింది. వార్ వన్‌సైడ్ అన్నట్టుగా ఫలితాలు వచ్చాయి. చూస్తుండగానే నాలుగేళ్లు గడిచిపోయింది. కళ్ల ముందు మళ్లీ ఎన్నికల చిత్రం కనిపిస్తోంది. సమయం లేదు మిత్రమా అన్నట్టు దూకుడు ప్రదర్శిస్తున్నాయి వైసీపీ, టీడీపీ.

**జగన్ ఫైర్..**

ఇటీవల కాలంలో వివిధ సభల్లో పాల్గొంటున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే.. విపక్షాలపై తీవ్రస్థాయిలో దాడి చేస్తున్నారు. చంద్రబాబు అండ్ కో అంటూ కన్నెర్ర చేస్తున్నారు కూడా. రాష్ట్రంలో పేదలకు, పెత్తందార్లకు మధ్య వార్ జరుగుతోందని చెబుతూనే.. రాబోయే కురుక్షేత్ర యుద్ధంలో దేవుడితోపాటు జనమే తనకు అండగా ఉంటారని గట్టి ధీమాతో ప్రకటనలు చేస్తున్నారు.

**చంద్రబాబు కీలక వ్యాఖ్యలు..**

ఇక మహానాడు వేదికగా రెండురోజుల పాటు ప్రసంగించిన టీడీపీ అధినేత చంద్రబాబు సైతం వచ్చే ఎన్నికలను కురుక్షేత్ర యుద్ధంగా అభివర్ణించారు. ఏకంగా సమరశంఖమే పూరించారు. కౌరవ సభను గౌరవ సభగా మారుస్తానని కామెంట్ చేశారు బాబు. వైసీపీ, టీడీపీలు వచ్చే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి అని చెప్పడానికి వాళ్ల కామెంట్సే అద్దం పడుతున్నాయి. తగ్గేదే లేదన్నట్టుగా మాటలతో కవ్వింపులకు దిగుతున్నారు. ఏకంగా ఎన్నికలను యుద్ధంగా పరిగణిస్తూ అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. పొత్తులు.. ఎత్తులు.. జిత్తులు.. కుయుక్తులు రాజకీయ వాతావరణాన్ని ఎలాంటి మలుపు తిప్పుతాయో కానీ.. ఎన్నికలు సమీపించే కొద్దీ ఈ మాటలు కోటలు దాటే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# GSLV-F 12 రాకెట్ ప్రయోగం విజయవంతం



శ్రీహరికోట : GSLV-F 12 భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చేపట్టిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్ 12 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. తిరుపతిలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ప్రయోగించిన ఈ వాహకనౌక.. 27.30 గంటల సుదీర్ఘ కౌంట్ డౌన్ తర్వాత ఉదయం 10.42 గంటలకు నింగిలోకి దూసుకెళ్లి ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. రాకెట్ బయలుదేరిన తర్వాత 18 నిమిషాలకు ఉపగ్రహాన్ని 251 కి.మీ. ఎత్తులో జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశట్టింది. భారతదేశానికి చెందిన రెండో తరం నావిక్ ఉపగ్రహాల్లో ఎన్‌వీఎస్-01 మొదటిది. 2,232 కిలోల బరువున్న దీని జీవితకాలం 12 ఏళ్లు. ఈ ఉపగ్రహం భారత్ ప్రధాన భూభాగం చుట్టూ సుమారు 1500 కి.మీ పరిధిలో రియల్ టైమ్ పొజిషనింగ్ సేవలను అందిస్తుంది. జీఎస్ఎల్వీ వాహనాల్లో ఇది 15వ ప్రయోగం.

## ఏపీ వ్యాప్తంగా నిలిచిన భూ రిజిస్ట్రేషన్స్



అమరావతి: ఏపీ వ్యాప్తంగా భూ రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. సాంకేతిక సమస్యలతో ఉదయం నుంచి రిజిస్ట్రేషన్లు నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. భూ రిజిస్ట్రేషన్ కార్యాలయాల దగ్గర జనాలు పడిగాపులు గాస్తున్నారు. జూన్ 1 నుంచి భూముల విలువ పెంపు నిర్ణయంతో జనంతో భూరిజిస్ట్రేషన్ కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. రిజిస్ట్రేషన్స్ ఆదాయం ఏప్రిల్ నెలలో గణనీయంగా తగ్గిపోయింది. కొత్త ఆర్థిక సంవత్సరం కావడంతో ధరలు పెరిగిపోతాయనే ఉద్దేశంతో చాలామంది అరకొరగా ఉన్న లావాదేవీలను మార్చి నెలాఖరులోనే పూర్తి చేసుకున్నారు. దీనికితోడు ఇటీవల నిర్మాణరంగంలో మెటీరియల్ ధరలన్నీ భారీగా పెరిగిపోవడంతో బిల్డర్లు ఫ్లాట్ల రేట్లను పది శాతానికి పైగా పెంచారు. గతంలో మధురవాడలో చదరపు అడుగు రూ.4 వేలకు విక్రయించిన చోట ఇప్పుడు రూ.4,500 చెబుతున్నారు. అలాగే పెందుర్తి వైపు చ.అడుగు ఇంతకు ముందు రూ.3 వేలకు లభించగా, ఇప్పుడు రూ.3,400-రూ.3,700 వరకు అమ్ముతున్నారు. అటు స్టీల్‌ప్లాంటు పరిసరాల్లోను అలాగే చ.అడుగుకు రూ.400 నుంచి రూ.600 పెంచి విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లాట్ల అమ్మకాలు మందగించాయి. స్థలాలు కొనేవారు సైతం ప్రస్తుత రేట్లను చూసి వెనకడుగు వేస్తున్నారు. దాంతో స్థిరాస్తుల లావాదేవీలు తగ్గాయి. ఆ ప్రభావం ఆదాయంపై కనిపిస్తోంది.



## టీడీపీ మేనిఫెస్టోలోని హామీలు దరిద్రంగా ఉన్నాయి : సజ్జల

అమరావతి : రాజమండ్రి మహానాడు సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తొలి విడత మేనిఫెస్టో ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై ఏపీ ప్రభుత్వ సలహాదారు, వైసీపీ అగ్రనేత సజ్జల రామకష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలు దరిద్రంగా ఉన్నాయని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కూడా కాపీ కొట్టి మేనిఫెస్టోలో పెట్టారని ఆరోపించారు. చంద్రబాబు గతంలో ఏం చేశాడో చెప్పుకోడానికి కూడా ఏమీ లేదని ఫైర్ అయ్యారు. ఇది చేశాం అని మేం చెప్పుకోగలుగుతున్నాం.. మరి చంద్రబాబు ఏం చెబుతారు? అంటూ ప్రశ్నించారు. అబద్ధాల్లో చంద్రబాబుకు గిన్నీస్ రికార్డు ఇవ్వొచ్చన్నారు. అరాచకం, అవినీతిలో చంద్రబాబు కొత్త రికార్డు క్రియేట్ చేశారన్నారు.

## శాంతి భద్రతలు గవర్నర్‌దే బాధ్యత : కేజ్రీవాల్



న్యూఢిల్లీ : వాయువ్య ఢిల్లీలోని షహబాద్ డెయిరీ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం ఓ మైనర్ బాలికను యువకుడు అత్యంత దారణంగా కత్తితో దాడి చేసి చంపిన సంగతి తెలిసిందే. ఈ హత్యపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ విచారం వ్యక్తం చేశారు. ఢిల్లీలో శాంతి భద్రతల బాధ్యత పూర్తిగా గవర్నర్‌దేనని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'ఢల్లీలో మైనర్ బాలిక దారుణంగా హత్య చేయబడింది. ఇది చాలా విచారకరం. బాలికను హత్య చేసిన నేరస్తులు ఏమాత్రం భయం లేకుండా ఉన్నారు. పోలీసులంటే వారికి భయం లేదు. లెఫ్టినెంట్ గవర్నర్ సార్.. ఢిల్లీలోని శాంతి భద్రతలు మీ బాధ్యత. దీనిపై దయచేసి ఏదో ఒకటి చేయండి' అని లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు విజ్ఞప్తి చేశారు. అలాగే బాలిక హత్యపైకఠిన చర్యలు తీసుకోవాలని కేజ్రీవాల్ గవర్నర్‌ని కోరారు.కాగా, ఆప్ నేత అతిషి లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సెనాపై మండిపడ్డారు. కేంద్రం పాలిత ప్రాంతం యొక్క ప్రజలను రక్షించే బాధ్యత భారత రాజ్యాంగం లెఫ్టినెంట్ గవర్నర్‌కి ఇచ్చిందని ఈ సందర్భంగా ఆమె గవర్నర్ బాధ్యతలను గుర్తుచేశారు. అలాగే బాలిక హత్యపై అతిషి ఆవేదన చెందుతూ ట్వీట్ చేశారు. 'ఢిల్లీలోని ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రాజ్యాంగం లెఫ్టినెంట్ గవర్నక్‌కి ఇచ్చింది. కానీ గవర్నర్ సక్సేనా మాత్రం.. అరవింద్ కేజ్రీవాల్ చేస్తున్న పనిని ఆపడానికే తన సమయాన్ని వెచ్చిస్తున్నారు. ఢిల్లీలోని మహిళలు సురక్షితంగా లేరు. కాబట్టి వారి భద్రతపై దృష్టి పెట్టాలని నేను గవర్నర్‌ని రెండుచేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను' అని ఆమె ట్వీట్ చేశారు. ఇక ఈ ఘటనపై బిజెపి నేత కపిల్ మిశ్రా పోలీసులపై మండిపడ్డారు. 'ఢిల్లీలో జరిగిన ఈ ఘటన ఎంతో బాధకు గురిచేస్తోంది. గతేడాది అత్యంత దారుణ హత్యకు గురైన శ్రద్ధావాకర్ హత్య కేసులో ఆమెకు ఇంకా న్యాయం జరగలేదు. ఇలా ఢిల్లీలో ఈ క్రూరత్వానికి మరెంతమంది శ్రద్దాలు బలి అవుతారో తెలియదు.' అని ఆమె ట్వీట్ చేశారు. అలాగే ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతిమలివాల్ ఢిల్లీ పోలీసులపై మండిపడ్డారు. 'దేశ రాజధానిలో పోలీసులు లేదా చట్టానికి ఎవరూ భయపడరు' అని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా స్వాతిమలివాల్.. 'నడిరోడ్డుపై దారుణంగా హత్యకు గురైన 16 ఏళ్ల బాలిక చేసిన తప్పేంటి? ఢిల్లీలో పోలీసులకు, చట్టానికి ఎరూ భయపడరు. ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోకపోతే క్రూరత్వానికి హద్దులుండవు' అని ఆమె అన్నారు. ఈ ఘటనలో బాలికను హత్య చేసిన నిందితుడిని ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో పోలీసులు అరెస్టు చేశారు.

## రెజ్లర్లను జంతర్‌మంతర్‌లోకి అనుమతించబోం: ఢిల్లీ పోలీసుల హుకుం



న్యూఢిల్లీ : ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో నిరసన చేపట్టేందుకు రెజ్లర్లను అనుమతించబోమని ఢిల్లీ పోలీసులు సోమవారం తెలిపారు. ఆదివారం రెజ్లర్లను పదేపదే అభ్యర్థించినా వినకుండా చట్టాన్ని ఉల్లంఘించారని ఆరోపించారు. వారిపై పలు కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో నిరసన తెలిపేందుకు రెజ్లర్లను అనుమతించమని హుకుం జారీ చేశారు. భవిష్యత్తులో మరోసారి నిరసన చేయడానికి అనుమతి కోసం రెజ్లర్లు దరఖాస్తు చేసుకుంటే జంతర్ మంతర్ కాకుండా, ఇతర గుర్తించిన ప్రదేశాలను కేటాయిస్తామని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్విటర్‌లో పేర్కొన్నారు.నూతన పార్లమెంట్ భవనం ఎదుట నిరసనకు యత్నించిన రెజ్లర్లపై ఆదివారం ఢిల్లీ పోలీసులు విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రెజ్లర్లను రోడ్లపై ఈడ్చుకుంటూ , వాహనాల్లో ఎత్తి పడేశారు. అనంతరం రెజ్లర్ల శిబిరాన్ని కూడా ధ్వంసం చేశారు. పోలీసులు దౌర్జన్యకాండపై రెజ్లర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం కోసం పోరాడుతున్న తమకు అన్యాయం చేస్తారా అంటూ నిలదీశారు.

మాస్టర్ కీ TV
Jai B Bhoomi News Channel Limited
CIN NO: U74999TG2018PLC128263
మాస్టర్ కి టీవీ ఛానల్ లో డైరెక్టర్స్ ని
ఈ క్రింది విభాగాల నుంచి తీసుకొనబడును
1. ప్రతి కులం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
2. ఒక్కొక్క డిపార్ట్ మెంట్ నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
3. సమస్యల గురించి పోరాడే ఒక్కొక్క సోషల్ విభాగం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
4. మైనార్టీస్, ముస్లిం, క్రిస్టియన్, బుద్దిస్ట్ మొదలగు వారి నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
5. అభ్యుదయ వాదుల నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
6. ఒక్కొక్క పార్లమెంట్ నుంచి లేక జిల్లా నుంచి ఒక్కొక్క స్టాఫ్ రిపోర్టర్ ని తీసుకొనబడును.
7. మహిళలు & N.G.O ల నుండి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
8.యూత్ సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
9.కార్మిక సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి నాయకులను తీసుకొనబడును.
ఇంకా మీకు తెలిసిన విభాగాలను తెలియపరచగలరు
డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన్, IRS-vrs
చైర్మన్ మాస్టర్‌కీ టీవీ ఛానల్
(జై బి భూమి న్యూస్ ఛానల్ లిమిటెడ్)

## డ్వాక్రా పథకాన్ని ప్రవేశపెట్టింది ఇందిరా గాంధీ అని గుర్తు పెట్టుకోవాలి: మరోతి శివ గణేష్



జగ్గంపేట :నియోజకవర్గం గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామం అంబేద్కర్ నగర్ నందు రామాలయం వద్ద జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం 2013 బ్యాక్లాగ్ నిధులు 25 వేల కోట్లు రీ షెడ్యూల్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిధులు దుర్వినియోగానికి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.లిఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో 1982 సంవత్సరం లో మహిళల అభివృద్ధి కోసం శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభించిన డ్వాక్రా పథకాన్ని తమ గొప్పగా చెప్పుకోవడం చంద్రబాబు నాయుడు గారికి తగదని హెచ్చరించారు.టిడిపి మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీల ప్రస్తావన లేకపోవడం ఆ పార్టీ వివక్ష ధోరణికి అద్దం పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కర్ణాటకలో అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పథకాలను కాపీ కొట్టి టిడిపి మేనిఫెస్టోలో పెట్టిందని ఎద్దేవా చేశారు.ఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా ప్రతి పేదవాడికి ప్రతి నెల 6 వేల రూపాయలు చొప్పున సంవత్సరానికి 72000, ఐదు సంవత్సరాల ముగింపుకి మూడు లక్షల అరవై వేలు లబ్ది పొందే పథకాన్ని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తీసుకురాబోతుందని తెలియజేశారు. 2014 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు తెలుగుదేశం, జగన్ పార్టీల ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం 2013,ను దుర్వినియోగం చేసిన , 25 వేల కోట్ల రూపాయలు బ్యాక్ లాగ్ ఫండ్స్ రీ షెడ్యూల్ చేసే వరకు కాంగ్రెస్ పార్టీగా ప్రజలందరికీ అవగాహన కలిగిస్తూ పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, డాక్టర్ నక్క సత్యనారాయణ, అవసరాల వేంకటాచల సుధాకర్,గొంపా కొండా బాబు, చంద్రమౌళి వెంకటరత్నం అనే చిన్నారి,కాటీ జయ,యాల్ల కుమార్,తంగెళ్ళ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోన రఘుపతి.. చంద్రబాబుని విమర్శించేస్థాయి నీకు లేదు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ వేగేశన నరేంద్ర వర్మ





బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 29దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన నీఛ చరిత్ర వైసీపీ పార్టీది. నిన్న జరిగిన మహానాడులో టీడీపీ మ్యానిఫెస్టో చూసి మీకు ఎందుకు వెన్నులో వణుకు మొదలైంది. రేపు దసరా నాడు విడుదలచేసే మ్యానిఫెస్టో కి మీ పంచలు తడవడం ఖాయం.బాపట్ల ప్రజలు నిన్ను నమ్మి 2 సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇక్కడ ఉన్న సహజవనరులను దోచుకుని సొంత ఆస్తులు పెంచుకోవడంతప్పా నియోజకవర్గ ప్రజలకు ఏమైనా చేశావా ఇసుక మాఫియా, భూ దందాలను ప్రోత్సహిస్తూ మోనార్కులా వ్యవహరిస్తున్న మీ చేష్టలు మీ పార్టీ నాయకులే భయపడి పారిపోయే పరిస్థితి వచ్చింది.మా మ్యానిఫెస్టో మీద పడి ఏడ్వడం కాదు. నిన్ను రెండుసార్లు ఎమ్మెల్యే చేసిన బాపట్ల నియోజకవర్గ ప్రజలకు త్రాగునీరు, పారిశుద్యం మరియు ముఖ్యంగా దోమల బెడద లేకుండా చూడటం నీ కనీసం ధర్మం, ముందు అది నిర్వర్తించు.నీ ముఖ్యమంత్రి రాష్ట్రంలో విపత్తులు వచ్చినా.కరువు కాటకాలు వచ్చినా బయటకు రాలేదు,కనీసం కొబ్బరికాయ కొట్టడం కోసం నడుం వంచలేడు మీ నాయకుడు, పరదాల ముఖ్యమంత్రి మీ నాయకుడు. మా నాయకుడు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజలసేవకై రోజులో సుమారు 18గంటలు ప్రజా శ్రేయస్సు కోసం కృషిచేస్తున్నారు. చంద్రబాబు వయో భారంతో ఏమి మాట్లాడుతున్నాడో అని వ్యంగ్యంగా మాట్లాడావు, ఇప్పటికైనా మీ ముఖ్యమంత్రిని మా నాయకుడుతోపాటు తిరుమల కొండకు పాదయాత్రగా రమ్మను. ఎవరు ముందుగా కొండమీదకు ఎక్కుతారో చూద్దాం కోన, అంతేగాని ఇంకోసారి నీ స్థాయి మరచి చంద్రబాబు నాయుడు ని విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతాము.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తానికొండ దయా బాబు,గొలపల శ్రీనివాసరావు,ఏపూరి భూపతిరావు, విన్నకోట వీరయ్య నాయుడు, ఇనగంటి గాంధీ,కొల్లూరి వెంకట్రావు,మోదుగుల శంకర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


## దస్తావేజులు పోయినవి

బాపట్ల మున్సిపాలిటీ పరిధిలో గల , 7వ వార్డు, శాంతినగర్, డోర్ నెం. 2-8-65 ఇంటికి ప్రక్కన పడమర బాపట్ల సర్వేనెం. 600/10 చ.గ. 145.2లు మరియు దస్తావేజు నెం. 1500/1998 బాపట్ల మున్సిపల్ 7వ వార్డు, శారదాపురి కాలనీ ప్రక్కన డోర్ నెం. 2-8-25 హెచ్ పడమర బాపట్ల పాత బస్టాండ్ దగ్గర మిస్ అయినవి 75-N-414-598,సర్వేనెం. 595/3 దయచేసి మా యొక్క ఈ దస్తావేజులు దొరికినా వారు మాకు అందిచగలరు.ఈ దస్తావేజులు అందించిన వారికి తగిన పారిషోతకం ఇవ్వబడును గమనించగలరు...

**మా వివరములు : పింజల వీరకుమారి w/o వెంకటేష్ కులం-bc-b R/o వేటపాలెం మండలం అమెదగిరి పట్నం దేశవైపేట పంచాయతీ బాపట్ల జిల్లా సెల్.7416357551..**


# దళిత ద్రోహి కోన రఘుపతి





బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 29: బాపట్ల నియోజకవర్గ ప్రజలకు, మీడియా ప్రతినిధులకు ముఖ్యంగా కర్లపాలెం మండలం లోని ప్రజలకు మరియు దళిత సోదర సోదరీ మణులకు. మీ దళిత సోదరిని అయిన కర్లపాలెం ఎంపీపీ యారం వనజా హృదయ పూర్వక నమస్కారాలతో విన్నవించుకొను విన్నపములు. సోదర సోదరీ మణులారా నా భర్త, నేను నా కుటుంబం మొత్తం వైఎస్ఆర్ కుటుంబానికి వీరవిదేయులు గా ఉంటూ, జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పార్టీ ఆవిర్భావం నుండి ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొని వైసీపీ లో కొనసాగుతూ పార్టీ నాయకులతో కలిసి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న సంగతి అందరికీ తెలిసిందే.ముఖ్యంగా నా భర్త ఇసాక్ వైసీపీ పార్టీ కోసం సంవత్సరాలు పాటు పడిన కష్టానికి ప్రతిఫలం గా కర్లపాలెం ఎంపీపీ గా నాకు పార్టీ అవకాశం ఇచ్చిన సంగతి కూడా అందరికి తెలిసిందే. నన్ను ఎంపీపీ గా చేసిన వైసీపీ పార్టీ కి జీవితాంతం రుణపడి ఉంటాను అని తెలియ జేస్తూ జగన్ మోహన్ రెడ్డి కి మరియు పార్టీ పెద్దలకు కూడా హృదయ పూర్వక ధన్యావాదములు తెలియ జేస్తూన్నాను. అయితే ఒక దళిత మహిళకు మండల పరిషత్ ప్రథమ పౌరురాలిగా అవకాశం ఇచ్చి పార్టీ గౌరవిస్తూ ఉంటే, ఇక్కడ బాపట్ల నియోజకవర్గం లో ఉన్నటువంటి చిన్న స్థాయి నాయకుల నుండి పెద్ద స్థాయి నాయకుడు వరకు అడుగడుగునా అవమానించడం, దళిత మహిళ అని కూడా జాలి చూపకుండా హేళన చేయటం చాలా బాధ గా అనిపిస్తుంది.దళిత మహిళ ను అయినంత మాత్రాన ఎంపీపీ కుర్చీ లో కూర్చొన కూడదా. ఒక దళిత మహిళ ఎంపీపీ స్థానంలో కూర్చుంటే. ఎవరూ.ఏ ప్రజా ప్రతినిధి కూడా ఆమె వర్దకు వెళ్ళవద్దు అని హుకుం జారీ చేస్తారా. దళిత మహిళ ఎంపీపీ స్థానం నుండి దిగిపోవటం లేదు కనుక ఏ అధికారి కూడా ఆమెకు సహకరించ వద్దు అని అంతర్గతంగా ఆదేసాలిస్తారా . ఏ నాయకుడిని కానీ కార్య కర్తను కానీ దళిత మహిళ తో మాట్లాడకుండా చేస్తారా.ఇదెక్కడి అన్యాయం. ఈ భారత దేశం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అమలులోకి రాక ముందు ఏ విధంగా అయితే దళితులను వెలివేసి దళితుల తో మాట్లాకుండా, ఇతరులను మాట్లాడనీయకుండా ఎవరీ సహకారం అందనీయకుండా చేశారో.అదే రీతిలో ఇంకా బాపట్ల నియోజకవర్గం లో దళిత మహిళ ను అయిన నన్ను అధికారికంగా కాకపోయినా అనధికారికంగా వెలివేసినట్లే ప్రవర్తిస్తూ.నన్ను అడుగడుగునా అవమానాలకు గురి చేస్తూ ఉన్నారు అని చెప్పటానికి చాలా బాధపడుతు న్నాను. దళితులు ఓట్లు వేయటానికి మాత్రమే పనికి వస్తారు లేకపోతే దళితులు మన చెప్పు చేతల్లో ఉంటూ మన చెప్పులు తుడుస్తూ చెప్పు కింద నలును లాగానే ఉండాలి అనేటటువంటి కుటిల మనస్తత్వం కలిగిన రాజకీయ నాయకుల చేతిలో బాపట్ల వైసీపీ ఉండటం చాలా బాధాకరం జగన్ మోహన్ రెడ్డిఈ విషయాలే కాకుండా ఇంకా బాపట్ల లో జరిగే చాలా విషయాల మీద దృష్టి పెట్టాలి. వైసీపీ సింబల్ అయిన ఫ్యాన్ గుర్తు మీద గిలిచి ఒక మండలానికి ఎంపీపీ గా ఉన్న నాకు కేవలం ఒక దళితురాలిని కనుక ఏ పార్టీ కార్యక్రమానికి పిలవరు, పార్టీ సంబంధిత విషయాలు తెలపరు. అధికారిక కార్యక్రమాలకు మాత్రం పిలిచి. అదీ కూడా ఎప్పుడో చివర్న పిలిచి ఒక బొమ్మ లాగా కూర్చో బెట్టడం చాలా హేయమైన చర్యగా నేను భావిస్తున్నాను.ఎప్పటికప్పుడు పార్టీ పరువు పోతుంది అని జగన్ మోహన్ రెడ్డి మీద గౌరవంతో ఇన్ని రోజులు అవమానాలు భరిస్తూ, అగ్ర (కులాల)నాయకుల ఆగడాలను సహిస్తూ వస్తున్నాను తాజాగా ఈరోజు బాపట్ల లో జరిగిన పార్టీ నాయకుల కార్యకర్తల ర్యాలీ కి కూడా ఆహ్వానించక పోవటం మనస్సుకు చాలా బాధ వేసి, కొంత వరకు నా బాధల్ని నా జాతి సోదర సోదరీ మణులకు, నా మండల ప్రజలకు, నా బాపట్ల నియోజకవర్గం లోని ప్రజలకు అదేవిధంగా పార్టీ పెద్దల ద్వారా జగన్ మోహన్ రెడ్డి కి తెలియజేయాలి అని ఒక ప్రయత్నం చేస్తున్నాను.దళితులు అధికంగా ఉన్న ఈ బాపట్ల నియోజకవర్గం లో దళితుల పట్ల ముఖ్యంగా దళిత మహిళల పట్ల చులకన భావంతో ఉన్న అగ్ర నాయకుడు ఆటలు కట్టించి దళిత జాతి కే కాకుండా బాపట్ల నియోజకవర్గం లోని నిజమైన వైసీపీ నాయకులను కార్యకర్తలను కాపాడి పార్టీ గౌరవాన్ని కూడా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని వైసీపీ అధిష్టానాన్ని కోరుకుంటున్నాను. నియోజకవర్గం లో గల గ్రామాలలో పార్టీ నాయకులు వర్గాలుగా విభజించటం, ప్రతి గ్రామంలో వైసీపీ లోనే రెండు మూడు వర్గాలు ఉండటం కూడా చాలా బాధాకరం.అంతిమంగా బాపట్ల నియోజకవర్గం లోని వైసీపీ లో గల నాలాంటి దళితులకు న్యాయం చేయాలని కోరుకుంటూ దళిత జాతి ఐక్యత వర్ధిల్లా మీ ఇంటి ఆడపడుచు యారం వనజా ఇసాక్ ఎంపీపీ, కర్లపాలెం బాపట్ల నియోజకవర్గం .

## 6కిలోలు 4ట్రాక్టర్ల పశువుల ఎరువుతో సమానం: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, మే 29, ప్రజాపాలన : భూమిని సారవంతం చేయడానికి, చిరు ధాన్యాల విత్తనాలు ఎంతో లాభదాయకమని, 6కిలోల చిరు ధాన్యా ల విత్తనాలు, 4 ట్రాక్టర్ల పశువుల ఎరువుతో సమానమని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి స్పష్టం చేశారు. చీరాల మండలం, కావూరివారిపాలెం పంచాయతీ లోని, ఆర్ బి కే పరిధిలో, రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో, ప్రకృతి వ్యవసాయం వారు భూసా రం పెంచేందుకు, పి.ఎం.డి.ఎస్. క్రింద చిరుధాన్యాల విత్తనాలను, రైతులకు పంపిణీ చేసే కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా చైర్మన్ రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, 30 రకాల చిరుధాన్యాల విత్తనాలను కలిపి, ఎకరాకు 6 కిలోల విత్తనా లు చల్లి, అవి కొంతమేర పెరిగిన తర్వాత భూమి లో కలియదున్నాలని, అలా చేయుట ద్వారా, భూమికి నాలుగు ట్రాక్టర్ల పశువుల ఎరువు అందజేసినట్లవుతుందని, రైతులకు వివరించారు. చిరుధాన్యాల విత్తనాలను ప్రదర్శించి, అనంతరం రైతులకు పంపిణీ చేశారు. రైతులకు వ్యవ సాయం లాభసాటిగా ఉండేందుకు, ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి ఆయా సంక్షే మ పథకాలను రైతులకు వివరంగా తెలియ జేశారు. రైతులు ఆయా సంక్షేమ పథకాలను సద్వినియోగ పరుచుకుని, ఆర్థికంగా నిలద్రొక్కు కునేందుకు, ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి తో పాటు, మండల ప్రకృతి వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్బికే అధికారిణి ఏమేలియా, ఐ సి ఆర్ పి లు శిరీష, కవిత, స్వరూప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని కించపరిస్తే ఊరుకోం

- **వైసిపి ఫ్లెక్సీ లపై పోలీసులకు చీరాల నియోజకవర్గ జనసేన ఫిర్యాదు**
- **తక్షణమే ఫ్లెక్సీలు తొలిగించక పోతే ఆందోళన తీవ్రతరం చేస్తాం**
- **ఫ్లెక్సీలు ఏర్పాటుచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**



చీరాల, మే 29, ప్రజాపాలన : చీరాల లోని వివిధ ప్రధాన కూడళ్ళలో, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని కించపరుస్తూ, ఏర్పా టు చేసిన వైసిపి ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ డిమాండ్ చేశారు. పేదలకి, పెత్తందారులకి మధ్య జరిగే యుద్ధం పేరిట, వైసిపి వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో, తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని కించపరిచేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ని కించపరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించడం సరికాదని హితవు పలికారు. రెచ్చగొట్టేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై, కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే ఆ ఫ్లెక్సీలు తొలగించని పక్షంలో, ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ మేరకు పవన్ కళ్యాణ్ ని కించ పరుస్తూ, ఏర్పాటు చేసిన వైసిపి ఫ్లెక్సీలను తొలగించి, ఆ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐకి ఫిర్యాదు చేస్తూ, వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశంజిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు మామిడాల శ్రీనివాసరావు, హనుమకొండ కిషోర్, గోకుల్ కిరణ్ బాబు, సంతోష్, కిరణ్ తేజ్, కారంపూడి పద్మిని తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీ మోటార్ ఇండియా అడ్వాన్స్డ్ గ్లోస్టర్ బ్లాక్ స్ట్రోమ్ ను ప్రవేశపెట్టింది

విజయవాడ, ప్రజాపాలన ,: 99 ఏళ్ల వారసత్వం కలిగిన బ్రిటిష్ ఆటోమొబైల్ బ్రాండ్, ఎంజీ మోటార్ ఇండియా, భారతదేశపు మొట్టమొదటి అటానమస్ లెవల్ -1 ప్రీమియం యస్ యువిఎంజీ గ్లోస్టర్ యొక్క అడ్వాన్స్డ్ బ్లాక్ స్ట్రోమ్ ఎడిషన్ ను నేడు ప్రవేశపెట్టింది. ఈ ఎక్సక్లూజివ్ స్పెషల్ ఎడిషన్ సొగసైన మరియు లోతైన నలుపు రంగులో వస్తుంది, ఇది వాహనానికి స్పష్టమైన ప్రత్యేకతను జోడిస్తుంది. అడ్వాన్స్డ్ గ్లోస్టర్ బ్లాక్ స్టార్మ్ దాని డైనమిక్ సౌందర్యంతో ఆకట్టుకుంటుంది, బోల్డ్ స్పోర్ట్ ఎలిమెంట్స్ మరియు బాడీవర్క్ పై ఆకర్షణీయమైన ఎరుపు యాసలను కలిగి ఉంటుంది. ఐకానిక్ 2డబ్లూడి 4బడ్లూయు, న్యూ గ్లోస్టర్ మరియు ఇంటర్నెట్ ఇన్సైడ్ చిహ్నాలు మెటల్ బ్లాక్ మరియు మెటల్ యాష్ రంగులతో హైలైట్ చేయబడ్డాయి. ఎంజీ మోటార్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ, 'ఎంజి గ్లోస్టర్ సౌకర్యం, లగ్జరీ మరియు ఆధునిక సాంకేతికత యొక్క కాలాతీత చిహ్నాన్ని సూచిస్తుంది. ఈ వారసత్వాన్ని మరో అడుగు ముందుకు తీసుకెళుతూ, అడ్వాన్స్డ్ గ్లోస్టర్ బ్లాక్ స్టార్మ్ మరింత ఆత్మవిశ్వాసాన్ని, దృఢమైన క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తుంది. అసాధారణ ఫీచర్లు, కమాండింగ్ రోడ్ ప్రెజెన్స్, ఆకట్టుకునే పెర్ఫార్మెన్స్, అత్యాధునిక సాంకేతికత, విలాసవంతమైన ఇంటీరియర్స్తో ప్రేక్షకులకు భిన్నంగా నిలుస్తుంది. అడ్వాన్స్డ్ గ్లోస్టర్ బ్లాక్స్ట్రోమ్ ఔత్సాహికుల్లో ఆరోగ్యకరమైన స్థాయి ఉత్సాహాన్ని సృష్టించడానికి సిద్ధంగా ఉంది, ఇది మరచిపోలేని డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. అసాధారణ ఫీచర్లు మరియు కఠినత్వం మరియు లగ్జరీ యొక్క డైనమిక్ మిశ్రమాన్ని కోరుకునే వివేకవంతమైన ప్రీమియం యస్ యువి యజమానుల అంచనాలను అధిగమించిందన్నారు.

## గ్రామంకి అత్యున్నత పదవులు



గోకవరం: ప్రజా పాలన మే 29మండలంలోని రంపఎర్రంపాలెం గ్రామానికి అత్యున్నత పదవులు వెల్లువగా నెలకొందని మండలం వైకాపా కన్వీనర్ పాటి రాంబాబు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనే రంపఎర్రంపాలెం గ్రామానికి యనలేని పదవులు ఇచ్చిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటి బాబుకి కృతజ్ఞతలు తెలిపారు రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన వైకాపా మండల అధ్యక్షులుగా పాటి రాంబాబు తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులుగా కర్రీ వెంకట శివరామకృష్ణ గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గా పెనుగొండ సత్యానందం తంటికొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గా పాటి సూర్యనారాయణ గోకవరం సొసైటీ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గా తొట్టా సత్యనారాయణలను మండల స్థాయి నుండి జిల్లా స్థాయిలో పదవులు మా గ్రామంపై ఉండే అభిమానం మక్కువతో ఇంత మంచి పదవులు ఇచ్చిన మా ప్రియతమ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబుకు మా అందరి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము కర్రీ శివరామకృష్ణ ను పెనుగొండ సత్యానందం ను గోకవరం మండల వైకపా కన్వీనర్ పాటి రాంబాబు మండలం సచివాలయల కన్వీనర్ దాసరి రమేష్ వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్ గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కర్రీ సూరారెడ్డి గోకవరం టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్ చేతులు మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## షింగిల్స్ పై అవగాహన మరియు నివారణ కోసం జిఎస్కేతో చేతులు కలిపిన అమితాబ్ బచ్చన్





విజయవాడ,ప్రజాపాలన మే 29:జిఎస్కే ఈరోజు షింగిల్స్ గురించి అవగాహన పెంచడానికి ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ తో చేతులు కలిపినట్టు ప్రకటించింది, 50 ఏళ్లు పైబడిన ప్రతి ముగ్గురిలో ఒకరిని ప్రభావితం చేసే బాధాకరమైన పరిస్థితి షింగిల్స్ .ఈ ప్రచార చిత్రం షింగిల్స్ వల్ల కలిగే బాధాకరమైన నొప్పిని మరియు దానితో బాధ పడే వ్యక్తులపై అది చూపే ప్రభావాన్ని చూపుతుంది. టీకా ద్వారా ఈ నొప్పి నుండి పెద్దలను రక్షించడం సాధ్యమవుతుందనే ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇది ఇస్తుంది.ఈ భాగస్వామ్యం గురించి,అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ, "షింగిల్స్ బాధాకరమైనది. సీనియర్ సిటిజన్ల పై ఇది తీవ్ర ప్రభావం చూపటం తో పాటుగా వారికి ప్రతికూలంగానూ నిలుస్తుందని తెలుసు. షింగిల్స్ తో పోరాటం లో భాగంగా, నివారణ కోసం, సీనియర్ సిటిజన్లు వారి వైద్యులతో మాట్లాడవలసిందిగా నేను సిఫార్సు చేస్తున్నాను" అని అన్నారు.చికెన్ ఫాక్స్ కు కారణమయ్యే ఏదైతే వైరస్ ఉందొ, దాని వల్లనే షింగిల్స్ వస్తుంది. ఒక వ్యక్తి దాని నుండి కోలుకున్న తర్వాత వైరస్ శరీరంలో క్రియారహితంగా ఉంటుంది. శరీరం యొక్క రోగనిరోధక శక్తి బలహీనపడినప్పుడు, అది షింగిల్స్కు కారణమవుతుంది. 50 సంవత్సరాల వయస్సులో 90% కంటే ఎక్కువ మంది భారతీయుల శరీరంలో ఈ వైరస్ ఉంది

## చంద్రబాబు హామీలు బూటకం.. ప్రజలను మోసం చేయడానికే డ్రామాలు



వీరులపాడు మే 29 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని చెన్నారావుపాలెం గ్రామంలో గడపగడప కు- మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సం క్షేమ పథకాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను అడి గి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న కొద్ది చంద్రబాబు నా యుడు సరికొత్త డ్రామాలతో, గారడి మాటలతో ప్ర జల ముందుకు వస్తున్నారు. ఉచితంగా సంక్షేమ పథ కాలు ఇస్తే ప్రజలు సోమరిపోతులవుతారని, పథకా లు అమలు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందన్న చం ద్రబాబు నాయుడు రేపు అధికారంలోకి రాగానే అవే సంక్షేమ పథకాలు అమలు చేస్తాననడం ఆయన ద్వం ద వైఖరికి, మోసపు మాటలకు నిదర్శనమని తెలి పారు. నేడు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల్లో అపూర్వ ఆదరణ లభిస్తుందని, నేరుగా సంక్షే మ పథకాలు ద్వారా డబ్బులు మహిళల బ్యాంకు ఖా తాలో జమ చేస్తుండటంతో వారి జీవితాల్లో వెలుగు లు నిండుతున్నాయన్నారు. చంద్రబాబుకు ఇవే చి వరి ఎన్నికలు కనుక ఎన్ని మోసపు వాగ్దానాలు అయి నా ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమ ర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనా జ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, వైస్ ఎంపీపీ ఆదాం, గ్రామ సర్పంచ్ పత్తిపాటి మల్లికార్జున రావు, పత్తిపాటి రాజా, కె.వెంకటేశ్వరరావు తదితరు లు పాల్గొన్నారు .

## ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు, ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 29 (ప్రజా పాలన ప్రతినిధి)ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దాసరిపాలెం నుండి విప్పర్ల డొంక రోడ్డు ఓగేరు వాగు మీదగా బ్రిడ్జి నిర్మాణం కొరకు 20 లక్షలు రూపాయలు మంజూరు చేసి ప్రారంభించారు.మరిచెట్టుపాలెం గ్రామం ఎస్సీ, ఎస్టీ కాలనీలో సి.సి రోడ్లు నిర్మాణం కొరకు 50 లక్షలు రూపాయలు మంజూరు చేసి ప్రారంభించారు..టీటీడీ ద్వారా రామాలయం గుడి నిర్మాణం కొరకు 6.5 లక్షలు రూపాయలు మంజూరు.నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం 2.20 కోట్ల రూపాయలతో ప్రారంభించారు.సంక్షేమ పథకాల ద్వారా 17.62 కోట్ల రూపాయలు.రొంపిచర్ల మండలం విప్పర్లరెడ్డిపాలెం గ్రామంలో గడపబిగడపకుబిమనబిప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు సంక్షేమ పథకాలు ద్వారా 27,48,78,979 కోట్ల రూపాయలుతో అభివృద్ధి అన్నారు. సంక్షేమం..అభివృద్ధి రెండూ కళ్ళుగా జగన్ పాలన, ప్రజా సమస్యల పరిష్కారానికే గడప-గడపకు-మన-ప్రభుత్వం..అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నత అధికారులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు ఎంపీపీ, జడ్పిటిసి, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే బలరామ్



వేటపాలెం, మే 29, ప్రజాపాలన : నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అధికారులను ఆదేశించారు. చీరాల నియోజకవర్గ పరిధి లోని, వేటపాలెం మండలం, కొత్తపేట పంచాయితీ పరిధిలో, టి.టి.డి. కళ్యాణం మండపం రోడ్డు, కుందేరు దగ్గర చిల్డ్రన్స్ పార్క్ ఆధునికీకరణ, ఇతర పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే డీఎస్పీ ఆఫీస్ రోడ్డు మార్గంలో, రోడ్డు కిరువైపులా అందంగా అలంకరించుటకు, చెట్లు నాటే కార్యక్రమాన్ని పురస్కరించుకొని, చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, స్వయంగా, ప్రభుత్వ నర్సరీకి వెళ్లి పరిశీలించారు.ఎమ్మెల్యే బలరామ్ వెంట, శర్మ, బుర్ల సాంబశివరావు, పంచాయతీ రాజ్ డి.ఈ శేషయ్య, ఎలక్ట్రికల్ డి.ఈ.సూర్యప్రకాష్‌రావు, సెక్రెటరీలు, అధికారులు, వైసిపి నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడానికి అన్నా క్యాంటీన్: జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా జగ్గంపేట మే 29: ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడంలో భాగంగాపేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్ లోగల ఎన్టీఆర్ స్మారకమందిరం కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదవారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సోమవారం కిర్లంపూడి మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు భూపాలపట్నం సర్పంచ్ వీరం రెడ్డి కాశిబాబు ఆర్థిక సహాయంతో సమకూర్చిన భోజనాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం నిర్వహించారు. అనంతరం అన్నా క్యాంటీన్ భోజనం చేసిన జ్యోతుల నవీన్ ఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని దాన్ని నిజం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహ వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, వీరం రెడ్డి కాశి బాబు, కొత్త కొండబాబు, కింగం రమణ బోండా రాజేష్ రాష్ట్ర మైనార్టీ విభాగం సెక్రెటరీ ఎండి కాజా , వేములకొండ జోగారావు నేదూరి గణేష్, దేగల సత్తిబాబు, కోడూరి రమేష్, వైభోగుల కొండబాబు యాదవ్, తుమ్మల కిషోర్ మారిశెట్టి గంగ, కొండ్రోతు శ్రీను, కురుమళ్ళ నాగేశ్వరరావు, పలివెల ఏసు రాజు, పంపన బోయిన అప్పాజీ, గొంతిన బాబ్జి, గరగా ఆదినారాయణ, గరగ మౌళి , కేసిపోయిన చిన్న తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లా లో స్పందనకు 150 అర్జీలు



అమలాపురం మే29 ప్రజాపాలన ప్రతినిధి.:అంబేద్కర్ కోనసీమ జిల్లా లో స్పందనకు 150 అర్జీలు,వచ్చాయని, వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి సంతృప్తికరమైన పరిష్కారం చూపాలి అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం తెలిపారు. అర్జీలు రీఓపెన్ కు ఆస్కారం లేని రీతిలో పరిష్కారం చూపాలి, అలాగే వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, సంతృప్తి కరమైన పరిష్కారం చూపాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని స్పందన హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల..., జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్ర హెచ్ ఎం, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు ల తో కలిసి స్వీకరించారు.అనంతరం మాట్లాడుతూ వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని తిరస్కరించదలిస్తే సరైన కారణాలు తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో 150 మంది అర్జీదారులు.. రెవెన్యూ , హౌసింగ్ , ఆర్ అండ్ బి ,ఇరిగేషన్, ఎక్సైజ్, డి ఆర్ డి ఏ, పంచాయత్ రాజ్ , పోలీసు , డి సి హెచ్ ఎస్ , వైద్య మరియు ఆరోగ్య శాఖ , ఎపిఎస్పిడి సి ఎల్ (విద్యుత్ శాఖ) పింఛన్లు,రేషన్ కార్డ్స్, వికలాంగులు తదితర శాఖల కు సంబంధించి జిల్లా కలెక్టర్ కు దరఖాస్తులు అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమం అనంతరం ఈరోజు స్పందన కార్యక్రమంలో అర్జీలు పెట్టుకున్న వికలాంగులైన.. రామచంద్రపురం మండలం కందుల పాలెం గ్రామానికి చెందిన దంగేటి సత్యనారాయణ, సఖినేటిపల్లి మండలం పల్లె పాలానికి చెందిన మరియమ్మ, మామిడి కుదురు మండలం కారవాక గ్రామానికి చెందిన కే పోలేరమ్మ, సఖినేటిపల్లి మండలం లాకు పేట కు చెందిన ఆకుల బేబీ వెంకటలక్ష్మి, మల్కిపురం మండలం విశ్వేశ్వరపురం గ్రామానికి చెందిన సరెళ్ళ జ్యోతి కుమారి లకు ట్రైసైకిల్స్ ను, అమలాపురం మండలం ఇమ్మడి వరప్పాడు గ్రామానికి చెందిన కారెం నరసింహమూర్తికి వీల్ చైర్ ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఒక్కొక వీల్ చైర్, ట్రై సైకిల్ ఖరీదు 8000 రూపాయలు విలువ గల సైకిల్ లును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఐసిడిఎస్ సత్యవాణి డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ శివ శంకర ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యం అధికారి దుర్గారావు దొర, డిపిఓ మధుసూదన్, జేడి అగ్రికల్చర్ కాకి నాగేశ్వరరావు, డి ఎం సివిల్ సప్లై సాగర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలు ఆత్మగౌరవంతో బ్రతకాలన్నదే జగనన్న లక్ష్యం: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :చంద్రబాబు పేదలు బాగుంటే చూడలేరని, జగన్ మాత్రం పేదలు ఆత్మగౌరవం తో బ్రతకాలి అని కష్ట పడుతున్నారని, జగ్గంపేట నియోజకవర్గ సీనియర్ నేత,వై యస్ అర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు.ఈరోజు జగ్గంపేట జగనన్న కాలనీలో ఆయన పర్యటించి చంద్రబాబు నాయుడు గారు పేదలకు సెంటు భూమి ఇచ్చి జగన్ మోసం చేస్తున్నారని, ఆ స్థలం ఇల్లు నిర్మించడానికి కాక చనిపోయాక మీ సమాధులు కట్టుకోవడానికి పనికొస్తుందని పేదలను అవమానించినట్టు మాట్లాడిన దాని మీద లబ్ధిదారుల అభిప్రాయం తెలుసుకోవడానికి ఆయన జగనన్న కాలనీలో పర్యటించి లబ్ధిదారుల అభిప్రాయాలను, ప్రభుత్వ పనితీరును ప్రశ్నించి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం పట్ల చాలా ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ లబ్ధిదారులు చాలా ఆనందంగా ఉన్నారని,సొంతింటి కల జగన్ నిజం చేసారని సంబరపడుతున్నారు అన్నారు. పార్టీలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేశారని వారి ఆనందం వ్యక్త పరిచారు అన్నారు.గతంలో 3 సెంట్లు ఇచ్చే ఇళ్ళ స్థలాలను చంద్రబాబే సెంటున్నర చేసారని లబ్ధిదారులు తెలియజేసారు. ఈ రోజు రాష్ట్రంలో పరిపాలన చూస్తుంటే చంద్రబాబు పెత్తందార్లు భరించలేక పోతున్నారని, పేదలకు పెత్తం దరలకు మధ్య ఈరోజు పోరు జరుగుతుందని, జగన్మోహన్ రెడ్డి గారు పేదల పక్షాన పోరాటం చేస్తుంటే, చంద్రబాబు పెత్తందార్లు వైపు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ననే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించి గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం పని తీరు వివరించారు. ఈ పర్యటనలో ఎంపీటీసీ ఆకుల శ్రీధర్,వైసీపీ నాయకులు నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, పచిపులుసు వీరబాబు,చెరుకూరి రాజు, ద్వార సత్తిబాబు,వెమగిరి రవికుమార్,దత్తి శ్రీనివాస్,మకువ హరీష్ తదితరులు పాల్గొన్నారు

## జుజ్జూరు గ్రామంలో వాలంటీర్లను సత్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు




వీరులపాడు 29 మే ప్రజా పాలన ప్రతినిధి: మండలం లోని జుజ్జూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో సోమవారం నిర్వహించిన వాలంటీర్లకు వంద నం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వా లంటీర్లకు ప్రభుత్వం ప్రకటించిన సేవా పురస్కారాల ను శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రా వు ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏపీలో వాలంటీర్ల వ్యవస్థ కీలకంగా మారింద ని, ప్రతీ ఇంటికి సేవలు అందించటంలో వీరి పాత్ర ప్ర ముఖంగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత వాలం టీర్ల వ్యవస్థను తీసుకొచ్చారని, పెన్షన్ మొదలు ప్రభు త్వ సేవలు అందించటంలో వీరు ప్రధాన భూమిక పో షిస్తున్నట్లు తెలిపారు. గౌరవ వేతనం మాత్రమే తీసు కుంటూ సేవలు అందిస్తున్న వాలంటీర్లకు ప్రత్యేక గు ర్తింపు ఇవ్వాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకోని వా రికి పురస్కారాలను అందజేస్తున్నట్లు చెప్పారు. జగ నన్న సంక్షేమ క్యాలెండర్‌ను అనుసరించి ఎప్పుడు ఏ పథకం అమలవుతుందో.. ప్రజల దగ్గరకు వెళ్లి వివ రించి అవసరమైతే దగ్గరుండి దరఖాస్తు చేయించే సే వా సైనికులుగా వాలంటీర్లను ప్రభుత్వం గుర్తించింద న్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదా రులందరికీ నిర్దిష్ట కాల పరిమితిలో అందేందుకు స హాయపడుతున్నందుకు వాలంటీర్ వ్యవస్థకు గుర్తిం పు ఇవ్వటం బాధ్యతగా ప్రభుత్వం భావిస్తుందన్నారు. అవినీతికి తావు లేకుండా.. కులం, మతం, వర్గం, ప్రాం తం, పార్టీలకు అతీతంగా ప్రభుత్వానికి, ప్రజలకు మ ధ్య వివిధ సంక్షేమ పథకాల అమలులో వారధులుగా పనిచేస్తున్న వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందిస్తు న్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు ల క్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం,ఎంపీటీసీ లు తోట నారాయణరావు, శీలం వెంకటరమణారెడ్డి, ఇప్పల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ..

## స్పందన కార్యక్రమంలో ఆర్డిఓ రవీందరరావు




నందిగామ మే 29 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం చేపట్టిన స్పందన కార్యక్రమంలో భాగంగా నందిగామ ఆర్డీవో కార్యాలయంలో కూడా స్పందన కార్యక్రమాన్ని స్థానిక ఆర్డిఓ రవీంద ్రావు చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చినటువంటి సమస్యలను ఆయన స్వీక రించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమొ త్తం 6 అర్జీలు వచ్చినవన్నారువీటిలోరెవిన్యూ డిపా ర్ట్మెంట్ -5సర్వే డిపార్ట్మెంట్ -1ని తెలిపారు. వీటిని ప రిష్కరించే కార్యక్రమంలో త్వరిత గతిన చేపడతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 30, మే 2023

# ఇది 'సివిల్ సర్వీస్'పై దాడి

ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావటం, వారు తమ విధులను నిష్పాక్షికంగా నిర్వహించే పరిస్థితులు లేకుండా నిబంధనలను మార్చటంపై 82 మంది రిటైర్డ్ సివిల్ సర్వీసుల అధికారులు తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. 'కాన్‌స్టిట్యూషన్ కాండక్ట్ గ్రూప్' అనే సంస్థకు చెందిన ఈ మాజీ అధికారులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఒక బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖ యథాతథంగా. దేశాన్ని సమైక్యంగా ఉంచటానికి, కేంద్రం-రాష్ట్రాల ప్రయోజనాలను సమన్వయపరచటానికి ఉపయోగపడుతున్న ఐఏఎస్, ఐపీఎస్ సర్వీసుల సమాఖ్యతత్వాన్ని దెబ్బతీసే కుట్రలు జరుగుతున్నాయి. తాము ఏ రాష్ట్రానికి కేటాయించబడ్డారో ఆ రాష్ట్రానికి కాకుండా కేంద్రానికి విశ్వాసబద్ధంగా ఉండేలా ఉన్నతాధికారుల మీద ఒత్తిడి తెస్తున్నారు. దీనికి నిరాకరించిన వారి మీద శాఖాపరమైన చర్యలు కూడా తీసుకుంటున్నారు. కేంద్ర డిప్యుటేషన్లకు తప్పనిసరిగా వచ్చేలా సర్వీసు నిబంధనలను మార్చుతున్నారు. సంబంధిత అధికారుల అంగీకారంగానీ, వారు పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదంగానీ తీసుకోకుండానే ఇది చేస్తున్నారు. దీనివల్ల ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తన కింద పనిచేసే అధికారుల మీద నియంత్రణ ఉండని పరిస్థితి తలెత్తుతున్నది. ఈ చర్యలన్నీ సివిల్ సర్వీసుల సమాఖ్య తత్వాన్ని దెబ్బతీస్తున్నాయి. సివిల్ సర్వీసుల అధికారులు కేంద్రం-రాష్ట్రాల మధ్య నలిగిపోతున్నారు. నిష్పాక్షికంగా ఉండలేని పరిస్థితులు వారిపై రుద్దబడుతున్నా యి. అధికారులను వారి సైద్ధాంతిక ఇష్టాయిష్టాల ఆధారంగా పోస్టులకు ఎంపిక చేస్తున్నారు. ఈ ధోరణికి మద్దతుగా ప్రధానమంత్రితోపాటు కీలకమైన వ్యక్తులు మాట్లాడుతున్నారు. ఉదాహరణకు మూడు దృష్టాంతాలు.. 2021లో ఐపీఎస్ అధికారుల పాసింగ్ ఔట్ పరేడ్‌ను ఉద్దేశించి జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్ ప్రసంగిస్తూ, పౌర సమాజాన్ని నాలుగోతరం యుద్ధరంగంగా భావించాలని పిలుపునిచ్చారు. జాతి ప్రయోజనాలను దెబ్బతీసే పాత్రను పౌరసమాజం పోషిస్తుందని చెప్పారు. పౌరసమాజం నిరంతరం రాజ్యంతో ఘర్షణలో ఉండే వ్యవస్థ అని చేసే ప్రచారంలో భాగమే ఇదంతా. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి తీరని ముప్పు తీసుకొస్తాయి. ఈ ఏడాది ఏప్రిల్ 21న సివిల్ సర్వీసుల దినోత్సవం సందర్భంగా, సివిల్ సర్వీసు అధికారులను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగించారు. అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ పార్టీలు చేసిన తప్పుల మీద కఠినంగా వ్యవహరించాలని ఉద్బోధించారు. ఈ మాట సహజంగానే అనిపించినప్పటికీ, ప్రతిపక్షాల మీద గురి పెట్టమని అధికారులకు ఆయన పరోక్షంగా సూచించారు. ముస్సోరిలోని లాల్‌బహదూర్‌శాస్త్రి అకాడమీ డైరెక్టర్ ఇటీవల ఒక పత్రికలో ఒక వ్యాసం రాశారు. 'సివిల్ సర్వీసుల అధికారులకు భారతీయ విలువలను నిర్వచించే పని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75వ సంవత్సరంలో మొదలైంది. ఈ మేరకు, జాతిని ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన పంద్రాగస్టు ప్రసంగం మార్గదర్శకత్వాన్ని ఇచ్చింది. దేశానికి ఒక ప్రణాళికను నిర్దేశించింది' అని ఆ వ్యాసంలో పేర్కొన్నారు. కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం సివిల్ సర్వీసులను దెబ్బతీస్తున్నది. పాలకపార్టీ కార్యకర్తలుగా సివిల్ సర్వీసుల అధికారులను మారుస్తున్నది. ఈ సందర్భంగా 1947లో రాజ్యాంగ సభలో సర్దార్ పటేల్ చేసిన ప్రసంగంలోని మాటలను ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. 'సివిల్ సర్వీసులతో కూడిన పాలనా యంత్రాంగానికి ప్రత్యామ్నాయమే లేదు. తన మనసులోని మాటలను నిర్భయంగా చెప్పగలిగే స్వాతంత్ర్యం, తన చేతలకు కట్టుబడి ఉండే భద్రత సివిల్ సర్వీసులకు లేనప్పుడు సమైక్య భారతదేశం అనేదే ఉండదు. దీనిని మీరు పాటించకపోతే, ప్రస్తుత రాజ్యాంగాన్ని కూడా పాటించాల్సిన అవసరం లేదు. అన్నింటినీ తొలగించండి. అదే పరిస్థితి వస్తే, అల్లకల్లోల భారతదేశం తప్ప నాకు మరొకటి కనిపించటం లేదు'.

# సంస్కరణలను ఆచరించి చూపిన కందుకూరి

వితంతువు వివాహం చేసుకోరాదనే చెడు సాంప్రదాయానికి వ్యతిరేకంగా స్త్రీల పునర్వివాహాలు చేయడానికి 1879 నుండి కంకణం కట్టుకున్న సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు.. ఎన్ని కష్టాలు, ఒడుదుడుకులు, ఛీత్కారాలు ఎదురైనా ధైర్యంగా వితంతువులకు పునర్వివాహాలు జరిపించాడు. వారి కోసం పునరావాస, శరణాలయాలు స్థాపించాడు. బాలికలకు ప్రత్యేకంగా రాజమండ్రిలో పాఠశాల స్థాపించి తెలుగునాట సంస్కరణోద్యమ 'వేగుచుక్క'గా వెలుగొందాడు. 1919 మే 27న మరణించిన కందుకూరి 104వ వర్ధంతిని పురస్కరించుకుని సంవత్సరం పొడవునా తెలుగునాట వివిధ కార్యక్రమాలు సాగుతున్నాయి. ఆయన జీవితాన్ని, స్త్రీజనోద్ధరణకు ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. నేడు మహిళల మీద దుర్మార్గపు హింస, అత్యాచారాలు, హత్యలు పెచ్చుమీరడం చూస్తున్నాం. ఇటువంటి రోజులలో మహిళల రక్షణకు పాటుపడేవారు ఎలాంటి తెగింపుతో ముందుకు సాగాలో కందుకూరి జీవితం నేర్పుతుంది. ఒకపక్క మార్కెట్ శక్తులు మహిళలను విలాస వస్తువుగా చూపిస్తున్నాయి. మరో వైపు మార్కెట్ శక్తులకు జీ హుజూర్ అంటున్న వారు మహిళలను మూఢత్వంతో మునిగిపోమని బోధిస్తున్నారు. ప్రేరేపిస్తున్నారు. తిథులు, వారాలు, నక్షత్రాలు, జాతకాల పేరుతో తిరోగమన భావజాలం పేట్రేగిపోతోంది. ఏమిటీ దారుణం? అనుకునే వారంతా వ్యక్తులుగా, సమూహాలుగా స్త్రీల మాన, ప్రాణ రక్షణకు కృషి చేయవలసి వుంది. మహిళలను మార్కెట్ సరుకుగా మారుస్తున్న కార్పొరేట్ అరాచకానికి, స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా కూడా జమిలి పోరాటం సాగాలి. అందుకు నేటికీ ప్రేరణ కలిగించేదిగా మనకు కందుకూరి వీరేశలింగం జీవితం స్ఫూర్తినిస్తుంది. రచనల ద్వారా తెలుగు భాష అభివృద్ధికి పాటుపడటం, మహిళా విద్య కోసం పాటుపడిన తీరు, వితంతు వివాహాల కోసం చేసిన ప్రయత్నాలు, అవినీతికి వ్యతిరేకంగా పత్రిక ద్వారా చేసిన ప్రయత్నం, ప్రేరణ కలిగిస్తూనే వుంటాయి.



**జీవిత సంగ్రహం...**

పసి బాలికలకు ముసలి వారితో వివాహాలు చేసే రోజులవి. భర్త చనిపోతే వితంతువులు మరలా పెళ్లి చేసుకోరాదనే మూఢాచారం అమలులో వున్న సాంఘిక పరిస్థితులలో కందుకూరి వీరేశలింగం 1848 ఏప్రిల్ 16న రాజమండ్రిలో సుబ్బారాయుడు, పున్నమ్మ దంపతులకు జన్మించాడు. చిన్నప్పటి నుంచీ 'ఏక సంధాగ్రాహి'గా వుండేవాడు. బడిలో పాఠాలు ఒక్కసారి చదివితే కంఠతా వచ్చేసేవి. ఇంటిలో అటక మీద వున్న తాటాకు పుస్తకాలు తీసి చదివేవాడు. దాంతో తెలుగు మీద అభిమానం పెరిగింది. బడిలో చదువు, సత్ప్రవర్తనలో వీరేశలింగందే అగ్రస్థానం. అనేకసార్లు అధికారులు, పెద్దల నుండి బహుమతులు పొందాడు. మూడో ఫారం చదువుతుండగానే జబ్బు చేసింది. తిరిగి 5వ ఫారంలో అనారోగ్యం. కుటుంబ ఇబ్బందులతో కూడా హైస్కూలు విద్య పూర్తి చేసి కళాశాల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల పేరుతో చదువు మధ్యలో ఆపేయలేదు. తల్లిదండ్రులు వీరేశలింగం చదువును తాము ఎన్ని ఇబ్బందులతో వున్నా మాన్పించలేదు. వీరేశలింగానికి జబ్బు చేస్తే ఎవరో తన కుమారుడికి చేతబడి చేశారని భూతవైద్యుని పిలిపించి వైద్యం చేయించడానికి ప్రయత్నించింది ఆయన తల్లి. ఆ భూత వైద్యుడిని వీరేశలింగం వివిధ ప్రశ్నలు వేయడంతో భయపడి పారి పోయాడు. ఇంటికి వెళ్లాక అనారోగ్యం పాలయ్యాడు. పైగా వీరేశలింగం తనకే చేతబడి చేశాడని భయపడిపోయాడు. దీంతో వీరేశలింగం అతని ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పి అతని ఆరోగ్యం కుదుటపర్చాడు. దెయ్యాలు, భూతాలు లేవంటూ వాదించేవాడు. తోటి వారితో సవాలు చేసి అర్ధరాత్రి, అమావాస్యనాడు శ్మశానానికి వెళ్లి తెల్లవారి మామూలుగానే వచ్చి ఒక్క దెయ్యం కూడా కనపడలేదని దెయ్యాల పేరుతో భయాలు అనవసరం అని ఆనాడే చాటి చెప్పాడు.

**వీరేశలింగానిదీ బాల్య వివాహమే**

వీరేశలింగానికి 13వ ఏట పట్టాభిరామయ్య ఏడేళ్ల కుమార్తె బావమ్మ లక్ష్మీరాజ్యంతో వివాహం జరిగింది. వారిద్దరూ తెలుగు నాట సంస్కరణోద్యమాలకు తోడ్పడ్డారు. వీరేశలింగం రాజమండ్రిలో ఒక సంవత్సరం పాటు ఉపాధ్యాయుడిగా పని చేశాడు. 1872వ సంవత్సరంలో కోరంగిలో ఇంగ్లీషు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగం లభించింది. అప్పటికే ఆయన ఆలోచనల్లో మార్పు వచ్చింది. మూఢ నమ్మకాలు, ఆచారాలు మీద నమ్మకాలు మారిపోయాయి. కోరంగి స్కూలులో చేరటానికి అమావాస్యనాడు వెళ్లే ముహూర్తం నిర్ణయించుకున్నాడు. ఆ విధంగా భూమి, సూర్యుడు చుట్టు తిరగడం వల్ల ఏర్పడే సంవత్సరం లోని రోజులలో మంచి రోజులు, చెడు రోజులు అనే తేడాలు చూడడం మూఢత్వంగా చాటి చెప్పాడు. వితంతువు వివాహం చేసుకోరాదనే చెడు సాంప్రదాయానికి వ్యతిరేకంగా స్త్రీల పునర్వివాహాలు చేయడానికి 1879 నుండి కంకణం కట్టుకున్నాడు. అనేక కష్టాలు, వ్యతిరేకతలు, ఛీత్కారాలు ఎదురైనా ధైర్యంగా వితంతువులకు పునర్వివాహాలు జరిపించాడు. 1886లో రాజమండ్రి పురపాలక సంఘ సభ్యుడుగా, తరువాత పురపాలక సంఘ అధ్యక్షుడిగా పని చేశాడు. వితంతువుల పునరావాస, శరణాలయాలు స్థాపించాడు. బాలికలకు ప్రత్యేకంగా రాజమండ్రిలో పాఠశాల స్థాపించి తెలుగునాట సంస్కరణోద్యమ 'వేగుచుక్క'గా వెలుగొందాడు.

**సంఘసంస్కరణలు-వితంతు వివాహాలు**

మత సాంప్రదాయ కుటుంబానికి చెందిన వీరేశలింగం విద్యార్థి దశ లోనే ముఖానికి విభూది రేఖలు, మెడలో లింగకాయ తీసి వేశాడు. ఆ రకంగా మత చిహ్నాలను తొలగించుకోవడం ద్వారా ప్రారంభమైన సంస్కరణ కార్యక్రమం జీవితాంతం కొనసాగింది. 1874లో మిత్రులతో కలిసి సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రచారం చేసేందుకు 'వివేకవర్ధని' పత్రికను స్థాపించి తెలుగు ప్రజా సమాజంలో వున్న అవలక్షణాలను, అధికారుల లంచగొండితనాన్ని, మూఢాచారాలకు వ్యతిరేకంగా ప్రచారం చేశాడు. రాజమండ్రిలో ఒక ప్రభుత్వ న్యాయవాది, జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేటు కలసి కోర్టును లంచాలశాలగా మార్చగా దానిపై తన పత్రికలో రాసి విచారణ జరిగేలా చేసి వారిని ఉద్యోగాల నుంచి తొలగించేలా చేశాడు. ఇతర అధికారుల లంచగొండితనానికి వ్యతిరేకంగా వార్తలు రాసి అనేకమంది వ్యతిరేకతను సైతం ధైర్యంగా ఎదుర్కొన్నాడు.

చిన్నప్పుడే పెళ్లయిన స్త్రీలు, భర్త చనిపోతే జీవితాంతం వితంతువుగానే పడి ఉండాల్సిందేననే దురాచారం అమలులో వుండేది. దీనిపై చలించిన వీరేశలింగం తన మిత్రులతో కలసి స్త్రీల పునర్వివాహాలను గూర్చి బహిరంగ సభల ద్వారా ప్రచారం చేశాడు. కేవలం ప్రచారంతోనే కృషిని పరిమితం చేయకుండా కార్యాచరణకు పూనుకున్నాడు. రాజమండ్రిలో మిత్రులతో కలసి 1878 సెప్టెంబరు 8న 'సంఘ సంస్కరణ' సమాజం స్థాపించాడు.

**మూఢాచారాలకు వ్యతిరేకంగా కృషి**

వీరేశలింగం స్త్రీ పునర్వివాహం కోసం జరిపిన కృషి, ప్రచారాలను మొదటి నుండి అనేక మంది వ్యతిరేకించారు. కొన్ని సందర్భాలలో మూరు?లు, వీరేశలింగంపై ప్రత్యక్ష దాడులకు సిద్ధపడిన సంఘటనలూ వున్నాయి. అనేక కష్టాలు, వ్యతిరేకతలు, ఛీత్కారాలు ఎదురయ్యాయి. అభ్యుదయ వాదులైన కొందరు విద్యార్థులు, యువకులు మాత్రం ఆయనకు తోడ్పడేవారు. ఒకసారి రాజమండ్రిలో వితంతువుల పునర్వివాహాలు శాస్త్ర విరుద్ధం కాదని ఉపన్యాసం ఇస్తుండగా కొందరు మూరు?లు దాడి చేయబోయారు. విద్యార్థులు వీరేశలింగాన్ని రక్షించారు. కాకినాడలో కూడా దాడి జరుగగా ఆనందాచార్యులనే సంస్కరణాభిలాషి తన బండిలో ఎక్కించుకొని కాపాడారు. వితంతు పునర్వివాహాలు గురించి ప్రజలలో బాగా స్పందన వచ్చింది. వధూవరుల కోసం రాత్రిళ్లు ప్రయాణాలు చేయడం, ఆడపిల్లలకు మగవేషాలు వేయడం, వాళ్లను ఎత్తుకొని మైళ్ల కొద్దీ నడవడం వంటి కష్టాలు పడ్డాడు. వీరేశలింగం తన ఇంటికి చేరిన వితంతువులను కాపాడి వివాహాలు చేశాడు. బంధువులు, మిత్రులు, అప్తులు వ్యతిరేకించినా ఇబ్బందులొచ్చినా ఏనాడూ **ఒక్కడుగు వెనక్కి వేయలేదు.**

వీరేశలింగం చేసిన మొదటి వితంతు పునర్వివాహం కృష్ణా జిల్లా రూపూడి గ్రామానికి చెందిన పన్నెండేళ్ల గౌరమ్మకు 22 ఏళ్ల గోగులపాటి శ్రీరాములుకు 1881 డిసెంబరు 11న రాజమండ్రిలో జరిపించాడు. వీరేశలింగానికి మొదట్లో సహాయకులుగా వున్నవారు కొందరు తరువాత దూరమయ్యారు. అయినా కార్యదీక్షతో కొద్ది సంవత్సరాల కాలంలోనే 112 వితంతు వివాహాలు జరిపించాడు. దీంతో దేశ నలుమూలల నుంచి ప్రశంసలు పొందాడు.

**మహిళా విద్య కోసం కృషి**

ఈ విధంగా స్త్రీ పునర్వివాహాల గురించి ఉద్యమం నిర్వహిస్తూనే స్త్రీ విద్య కోసం బాలికల పాఠశాల నిర్మించడం, రాత్రి పాఠశాలలు నిర్వహించడం వంటివి చేశాడు. ఆయన జీవితాంతం స్త్రీల అభ్యున్నతి కోసం పాటుపడ్డాడు. మెడలో జంధ్యాన్ని పీకి పారేసిన, అమావాస్యనాడు ఉద్యోగంలో చేరాడు, అగ్ర వర్ణాలకు మాత్రమే చదువు పరిమితంగా చెప్పే పంతుళ్ల స్థానంలో అందరికీ అందులోనూ ఆడపిల్లల కోసం స్కూలు ఏర్పాటు చేశాడు. నేడు సమాజంలో పెరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, వరకట్న హత్యలు వంటి సామాజిక రుగ్మతలపై కందుకూరిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు, యువత, అభ్యుదయవాదులు కలసి కట్టుగా పోరాడాల్సిన అవసరముంది. ఇదే ఆ మహనీయునికి మనం అర్పించే నిజమైన నివాళి.

## డార్క్ ఫాంటసీ



చెట్ల కొమ్మల్లోంచి
జారే వెన్నెల వానలో
తడుస్తూ
నడుస్తున్నాను.
దారి పొడవునా
రెక్కలు విరిగిన
సీతాకోకలు
తారసిల్లుతున్నాయి
రంగుల విస్ఫోటనంలా
అరణ్యం లాంటి
చెట్ల పొదల నుండి
ఏవో కొన్ని శబ్దాలు
చీకటి పాడుతోంది
ఇంకా
కొన్ని దృశ్యాలు
అలలు అలలుగా
ఎదురవుతూ
దాటిపోతూ..
మొన్నటి
చీకట్లో చంద్రుడు దగ్ధమయ్యాడు.
ఆనవాలు మిగిలినట్టు
బూడిదరంగు మేఘాల నీడల్లో
పసిడి గీత.
దారి పొడవునా
తీపి వాసన
ఎన్ని తేనెటీగల శ్రమతో
గుభాళిస్తుందీ బాట!
లోయ ధ్వనిస్తుంది
ఏదో పిట్ట
చీకటిని టటూ వేస్తోంది
అడవికి.

**మణీందర్ గరికపాటి**

## కాల జ్ఞానం

ఎన్నేళ్ళు ఎన్ని ఎన్నికలు జరిపినా
ఏ కార్పొరేట్ల పార్టీ అధికారం చేపట్టినా
కష్టజీవుల కడుపు సంచిని సగం కత్తిరించి
సగానికే 'సంక్షేమం' లేపనం రాశారు
అమ్మ భారతికి అబద్ధాల హారతులిస్తూ
గద్దెలన్నీ పెట్టుబడులకు కాపలాలు కాశాయి
నిజాలను ఎంత లోతులో పాతి పెట్టినా
అవి మొలకెత్తకుండా ఎంత కాలం ఆపగలరు?
నిజం ... నిజమే చెబుతున్నా
ఎన్ని అరచేతులు అడ్డుపెట్టినా
కలకాలం సాగదు
ఈ పెట్టుబడుల కోలాటం
పండరి భజనల కులుకు నృత్యం

కాలం కడుపు
సోషలిజాన్ని ప్రసవించిన రోజు
కష్టజీవులు కిరీటాలతో వస్తారు
వృత్తిదారులు కొత్త దుస్తులు ధరిస్తారు



మధ్య తరగతి
మంగళ వాయిద్యాలు వాయిస్తుంది
వ్యాపార వర్గాలు
పూల రథాలతో స్వాగతిస్తాయి
ఇది తట్టుకోలేక కార్పొరేట్లు
కత్తులతో తలలు నరుక్కు చస్తారు
సూర్యుడు మండే ఎండతో
తెగిపడిన తలలకు చితులు వెలిగిస్తాడు
కాలం దొర్లి కొత్త వ్యవస్థలో కొలువు దీరుతుంది

**- ఉన్నం వెంకటేశ్వర్లు**

## రన్నింగ్ బూట్లు

సూర్యుడొచ్చే పొద్దుకే
కొట్టంలోని ఎద్దులకు కాడిమాకు పెట్టినట్లు
మమ్మల్ని నీ పాదాలకు తొడిగితివి
మీ నాన్న నాగలిసాలు దున్నినట్టు
మైదానమంతా నాలుగు చుట్లు పరిగెత్తితివి
వరిమడిలో బురద చిట్లకుండా
ఎద్దు తోకను పగ్గానికి ముడివేసినట్టు
మైదానంలో కాళ్ళల్లోకి ఇసుకెళ్ళకుండా
సాక్సులు తొడిగి లేసులతో బిగించి కట్టితివి
మసక మసక చీకటి ఉండంగనే
మీ నాన్న పొలంలో కష్టపడుతాడు
లక్ష్యం కోసం నీవు పరుగులు పెడుతుంటావు
ఆకలి పోరాటం మీ నాన్నది
ఉద్యోగంకై ఆఖరి పోరాటం నీది
ఒడ్డుచెక్కి చమట చిందిస్తున్న మీ నాన్న వలే
శరీరాన్ని హూనం చేసస్తా చమట చిందిస్తావు
వరిమడిలో చమటచుక్క సంద్రమై మెరిస్తే
మైదానంలో చమటచుక్కే ప్రతిబింబమై నిలిచే

సేద్యం చేసే రైతుకు, దుక్కి దున్నే
ఎద్దులకు విరామం లేనట్టు
మాకు నీకు విరామముండదు
పరుగుపందెంలో విజయం సాధించే వరకు
రైతుకు తోడుగా ఎద్దులున్నట్టు
నీకు తోడుగా మేమున్నామంటూ
ధ్యానం చేస్తే మానసిక శక్తి లభించినట్టు
పరుగెడుతుంటే శారీరక దృఢత్వం లభిస్తుందని
పెండలాడే నన్ను పరుగెత్తిస్తున్నాయి
నా రన్నింగ్ బూట్లు

**ఎజ్జు మల్లయ్య**

## చర్మ, దప్పు కళాకారులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలి: చింతిరాల మీరయ్య మాదిగ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 29 ( ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లాలో ఆగిపోయిన చర్మకారులు పింఛన్లు, దప్పుకళాకారులు పింఛన్లు, కార్డులు లేవనే సాకుతో గ్రామాలలో సచివాలయ సిబ్బంది ఆన్లైన్ చేయకుండా ఇబ్బందులకు గురి చేయుచున్నారని వెంటనే పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న 490 పింఛన్లను తహశీల్దార్ ఇచ్చిన సర్టిఫికెట్ ద్వారా వెంటనేగ్రామాలలోని సచివాలయ సిబ్బంది కార్డులతో పని లేకుండా ఆన్లైన్ చేసి, పింఛన్లు మంజూరు చేయవలసినదిగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్ ఆర్ పి ఎస్ ఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు చింతిరాల మీరయ్య మాదిగ డిమాండ్ చేసారు.సోమవారం నాడు జరిగిన స్పందన కార్యక్రమములో పల్నాడు జాయింటు కలెక్టర్ శ్యాం ప్రసాద్ ని కలిసి నకరికల్లు మండలం, కండ్లగుంట గ్రామములోని యస్.సి. మాదిగ సామాజిక వర్గానికి చెందిన గొల్లపల్లిసామేలుకు తహశీల్దార్, నకరికల్లు వారు ఇచ్చిన చర్మకారులు సర్టిఫికెట్ను ఆ గ్రామ సచివాలయ సిబ్బంది. అంగీకరించకుండా చర్మకారుల కార్డు ఉంటే పింఛన్ ఆన్లైన్ చేస్తామని ఇబ్బంది పెట్టగా సదరు విషయాన్నిజాయింటు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి, జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ఓబులనాయుడు ని పిలిపించి ఆ మండలానికి పై సమస్యను పరిష్కరించేలా తగు ఆదేశములు జారీచేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినార ని తెలిపారు. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వంఏర్పడి 4సం.రాలు పూర్తి అవుతున్నా కాని యస్.సి., యస్.టి సబ్ ప్లాన్ నిధులు గాని, యస్.సి. కార్పొరేషన్ లోన్లు గాని మంజూరు చేయకపోవడం చాలా దారుణమని, ఇకపోతే చర్మకారులుగాని, దప్పుకళాకారులు గాని యస్.సి.మాదిగ సామాజికవర్గం పెట్టుకున్న పింఛన్లలో కూడా జాప్యం జరుగుతుందని, తహశీల్దార్ గారు సర్టిఫికెట్ ఇచ్చినా గాని గ్రామాలలో సచివాలయ సిబ్బంది పట్టించుకోకపోవడం ఈ ప్రభుత్వానికి మాదిగలంటే ఎంత చులకభావం ఉందో అర్థమవుతుంది. ఇక నుండైనా 2024లో మాదిగల ఓట్లు మీకు కావాలిఅనుకుంటే చర్మకారులు, దప్పుకళాకారులకు కార్డులతో పని లేకుండా తహశీల్దార్ ఇచ్చిన సర్టిఫికెట్ ను ఆధారంగా చేసుకుని ఆన్లైన్ చేసి పింఛన్లు మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షములో 2024లో మాదిగల ఓట్లతో రాష్ట్ర ప్రభుత్వాన్ని బుద్ధి చెబుతామని ఈ సందర్భంగా ఎమ్ ఆర్ పి ఎస్ ఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ అన్నారు. ఈ కార్యక్రమములో గొల్లపల్లి సామేలు,తాళ్ళూరి యేసుదాసు, పి. అబ్రహాం, యం. మధు, తదితర ఎమ్ ఆర్ పి ఎస్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్లకు సన్మానం చేసిన వైకాపా నాయకులు



గోకవరం ప్రజా పాలన మే 29: రాష్ట్ర ముఖ్యమంత్రి వైట్కయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో జగ్గంపేట ఎమ్మెల్యే చంటిబాబు పిలుపుమేరకు గోకవరం మండలంలోని రంప ఎర్రం పాలెం గ్రామ పంచాయతీలో వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం మండలం వై కాపా కన్వీనర్ పాటి రాంబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంక్షేమ పథకాలను సారథులుగా పనిచేస్తున్న గ్రామ వాలంటీర్లకు సోమవారం ఘనంగా సత్కరించి సేవా మిత్ర పురస్కార పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మండలం సచివాలయం కన్వీనర్ దాసరి రమేష్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్ గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రీ సూరా రెడ్డి. గ్రామ వాలంటీలను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వరసాల ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న గ్రామ వాలంటీర్లను సేవలను గుర్తించి సేవ వజ్రా పురస్కారం సేవ రత్న పురస్కారం సేవా మిత్ర పురస్కారాలను తో పాటుగా గౌరవ వందనం తో ప్రతి ఒక వాలంటీర్ కి.10వెలు. ఇచ్చి ఘనంగా వాలంటీర్లు సత్కరించడం జరిగిందని తెలిపారు అలాగే రాబోయే రోజుల్లో మరింత సేవ కార్యక్రమాలు చేస్తు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తొట్టా సత్యనారాయణ. దెంగేటి వెంకటరత్నం. అడబాల వెంకటేశ్వరరావు. పాటి అప్పలరాజు. కర్రి శివరామకృష్ణ. వినుకొండ సత్యానందం . చింతల అనీల్ కుమార్.ఉంగరాల ఆది విష్ణు .తలారి కాటమస్వామి. నరుకుల నాని బాబు. కసిరెడ్డి సతీష్. వల్లేపల్లి శ్రీను. పంచాయితీ కార్యదర్శి గోపన్న దొర. సచివాలయం సిబ్బంది ధర్మ తేజ. చిన్ని బాబు. సాయి. తదితరులు పాల్గొన్నారు

## నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన హనీష్




నందిగామ మే 29 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ నూతన సీఐగా హనీష్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపట్టణంలో మండలంలో ప్రధాన సమస్యలపై దృష్టి పెడతానని అ సాంఘిక శక్తులపై నిరంతరం నిఘా ఉంచుతామని సిఐ అన్నారుప్రజలకు ఏ సమస్య వచ్చినా పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించవచ్చని అందరికీ అందుబాటు లో ఉంటానని అన్నారు

# క్షణికావేశంలో భార్యాభర్త బలవన్మరణం





దేవనకొండ ప్రజాపాలన ప్రతినిధి : జీవితాంతం తోడునీడగా ఉంటామని బాస చేసి ఒక్కటైన దంపతులు బలవంతంగా ఈ లోకాన్ని వీడి వెళ్లారు. ఏడు నెలల కుమారుడిని ఒంటరి వాడిని చేశారు.దేవనకొండ మండలం గుడిమిరాళ్ళ గ్రామానికి చెందిన రంగనాయకులు (28) ఆర్ఎంపీగా పనిచేస్తున్నాడు. ఈయనకు పత్తికొండ మండల చిన్నహుల్తి గ్రామానికి చెందిన లత (25)తో రెండేళ్ల క్రితం వివాహమైంది.వీరికి ఏడు నెలల కుమారుడు ఉన్నాడు. రెండు రోజుల క్రితం రంగనాయకులు ఆస్తి విషయంలో భార్యతో గొడవ పడడంతో ఆమె క్షణికావేశానికి గురై శనివారం ఇంట్లో పురుగు మందు తాగి అపస్మారక స్థితికి చేరుకుంది. కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి చికిత్స అందించినా ఫలితం లేక ఆమె అదే రోజు అర్ధరాత్రి మృతి చెందింది. భార్య మరణం తట్టుకోలేక భర్త రంగనాయకులు మనస్తాపానికి గురై ఆదివారం తెల్లవారుజామున కర్నూలులోని కోట్ల రైల్వే స్టేషన్‌కు వెళ్లి రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రమాదంలో తలమొండెం వేర్వేరయ్యాయి. అంతకుముందు తన దగ్గర ఉన్న రూ.50వేలు సోదరుడు బాలమురళికి అప్పజెప్పాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రైల్వే ఎస్ఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు. మృతదేహం పక్కనే పడి ఉన్న సెల్‌ఫోన్ ఆధారంగా చిరునామా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేశారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ కేంద్రానికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. రంగనాయకులకు సంబంధించి రైల్వే పోలీసులు దేవనకొండ మండలం గుడిమిరాళ్ళ గ్రామానికి చెందిన రంగనాయకులు (28) ఆర్ఎంపీగా పని చేస్తున్నాడు. ఈయనకు పత్తికొండ మండల చిన్నహుల్తి గ్రామానికి చెందిన లత (25)తో రెండేళ్ల క్రితం వివాహ మైంది. వీరికి ఏడు నెలల కుమా రుడు ఉన్నాడు. రెండు రోజుల క్రితం రంగనాయకులు ఆస్తి విష యంలో భార్యతో గొడవ పడడంతో ఆమె క్షణికావేశానికి గురై శనివారం ఇంట్లో పురుగు మందు తాగి అపస్మారక స్థితికి చేరుకుంది. కర్నూలు ప్రభుత్వాసు పత్రిలో చేర్పించి చికిత్స అందించి నా ఫలితం లేక ఆమె అదే రోజు అర్ధరాత్రి మృతి చెందింది. భార్య మరణం తట్టుకోలేక భర్త రంగనాయకులు మనస్తాపానికి గురై ఆదివారం తెల్లవారుజామున కర్నూలులోని కోట్ల రైల్వే స్టేషన్‌కు వెళ్లి రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రమాదంలో తలమొండెం వేర్వేరయ్యాయి. అంతకుముందు తన దగ్గర ఉన్న రూ.50వేలు సోదరుడు బాలమురళికి అప్పజెప్పాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రైల్వే ఎస్ఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు. మృతదేహం పక్కనే పడి ఉన్న సెల్‌ఫోన్ ఆధారంగా చిరునామా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేశారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ కేంద్రానికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. రంగనాయకులకు సంబంధించి రైల్వే పోలీసులు, లతకు సంబంధించి దేవనకొండ పోలీసులు కేసు నమోదు చేశారు.

# జూన్ 1న ధవళేశ్వరం కాటన్ బ్యారేజి వద్ద ఖరీఫ్ సాగు నీటి విడుదల



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా,జూన్ ఒకటి ఉదయం 10 గంటలకు ధవళేశ్వరం కాటన్ బ్యారేజి వద్ద ఖరీఫ్ సాగు నీటి విడుదలముందస్తు సాగునీటి విడుదల నిర్ణయం పై ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాద తీర్మానంమంత్రులు వేణుగోపాల్, తానేటి వనిత రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం ప్రభుత్వ నిర్ణయాలు వల్ల సానుకూల ఫలితాలు సాధించడం సాధ్యం అవుతున్నట్లు జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బిసి సంక్షేమం, సమాచార పౌర సంబంధాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి సిహెచ్. శ్రీనివాస్ వేణుగోపాల్ కృష్ణ, హోం మంత్రి డా . తానేటి వనిత పేర్కొన్నారు. గత ఏడాది తరహాలోనే ఈ ఏడాది కూడా జూన్ ఒకటిన గోదావరీ డెల్టా సిస్టం ప్రధాన కాలువలకు సాగునీరు విడుదల చేస్తున్నట్లు , ఈ సందర్భంగా సిఎం జగన్ మోహన్ రెడ్డి కి సమావేశంలో ధన్యవాద తీర్మానం చేస్తున్నట్లు ప్రకటించారు.సోమవారం తూర్పు గోదావరి ఖరీఫ్ 2023 (ఫసలి 1433) జిల్లా నీటి పారుదల సలహామండలి సమావేశము కలెక్టర్ చైర్ పర్సన్ గా కలెక్టరేట్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా ఇంచార్జి మంత్రి సిహెచ్. శ్రీనివాన్ వేణుగోపాల్ కృష్ణ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న ఒక మంచి నిర్ణయం జూన్ ఒకటవ తేదీన నీటి విడుదల చెయ్యడం జరుగుతొందన్నారు . రైతులు నాట్లు వేసే సమయంలో అధికారుల మధ్య సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. ఇందు కోసం ప్రత్యేక యాప్ రూపొందించి, క్షేత్ర స్థాయి లో పర్యవేక్షణ చేస్తూ, రైతులను నాట్లు వేసేలా ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. కాటన్ మహాశయాడు వలన ఈ ప్రాంతం సస్యశ్యామలం అయిందన్నారు. క్షేత్ర స్థాయి లో నీటి లభ్యత, అవసరం మేరకు సాగు విస్తీర్ణం కు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇరిగేషన్, వ్యవసాయ శాఖల మధ్య సమన్వయం సాధించడం తప్పని సరి అన్నారు. నామినేషన్ పద్ధతిపై కాలువలకు సంబందించిన మరమ్మత్తులు, ఇతర పనుల ను రైతు సంఘాలకు కేటాయించడం పనులు జరగాలని అన్నారు. మూడు పంటలు వేయ్యాలన్నది సిఎం ఆలోచన అన్నారు. ఖరీఫ్ సీజన్లో సాగు ముందస్తుగా చేపట్టడం ద్వారా ప్రకృతి విపత్తుల నుంచి పంటను కాపాడడం సాధ్యం అవుతుందని, ఆమేరకు గత సీజన్లో నష్ట నివారణ చర్యలు సత్ఫలితాలు ఇచ్చిందని తెలిపారు. జూన్5 ఒకటి నాటికి నీటి విడుదల చెయ్యాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయానికి సమావేశం ధన్యవాదాలు తీర్మానం చెయ్యాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.మరో ముఖ్య అతిథిగా హాజరైన హోం మంత్రి తానేటి వనిత గత సీజన్లో ఎదురుకొన్న అంశాలను పరిగణన లోకి కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. ఏ మండలంలో ఏ రోజు సాగు నీరు విడుదల చేస్తున్నామో అనే విషయాన్ని అర్భికేల ద్వారా రైతులకు సమాచారం ఇవ్వాలని హోం మంత్రి తెలిపారు. గత ఖరీఫ్ సీజన్లో తీసుకున్న నిర్ణయం వలన రైతులకు నష్ట వాటిల్లకుండా చూడడం సాధ్యం అయిందని అన్నారు.జిల్లా నీటి పారుదల సలహా మండలి చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ లో జూన్ 1 న నీటి విడుదల చేయడం ద్వారా తూఫాన్, వరదలు వలన నష్ట నివారణ సాధ్యం అవుతుందని గత ఖరీఫ్ సమయంలో సాధించిన ఫలితాలు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 18 మండలాల్లో వివిధ తేదీల్లో సాగునీటి విడుదల చేస్తున్నాం అని జిల్లా కలెక్టర్ మాధవీలత పేర్కొన్నారు. మండల స్థాయి వ్యవసాయ మండలి సమావేశంలో ఏ రోజున పంట వెయ్యాలి అన్న అవగాహన రైతులకు కల్పించాలని పేర్కొన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మధ్య సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. చాగల్నాడు లిఫ్ట్ ఇరిగేషన్ కింద ఉన్న 6,240 ఎకరాల ఆయుకట్టుకు జూన్ 15 నాటికి నీటి విడుదల చేయాలని కలెక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు. జూన్ ఒకటి న ఉదయం 10 గంటలకు నీటి విడుదల చెయ్యడం జరుగుతుందని అన్నారు.తూర్పుగోదావరి జిల్లా పరిధిలో భారీ నీటిపారుదల, మధ్యతరహా నీటిపారుదల మరియు ఇరిగేషన్ సర్కిల్, ధవళేశ్వరం పరిధిలో తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి ప్రాజెక్టుల కింద సాగు నీటి విడుదల పై సమావేశంలో వివరాలు అందచేశారు. గోదావరి డెల్టా సిస్టం (భాగం) కి జూన్ 1న, చాగల్నాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ జూన్ 15న, వెంకటనగరం పంపింగ్ స్కీమ్ (పాతది) జూన్ 7న, తొర్రిగెడ్డ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ జూన్ 14 న , ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు పరిధిలో ప్రాజెక్టు ఎర్రకాలువ రిజర్వాయర్ ప్రాజెక్టు (భాగం) జూన్ 25 న, కొవ్వాడ కాలువ రిజర్వాయర్ ప్రాజెక్టు (భాగం) జూన్ 12 న , పి.ఐ.పి.ఎల్.ఎమ్.సి.సర్కిల్, తుని పరిధిలో ప్రాజెక్టుల నికర ఆయకట్టు కు పుష్కర ఎత్తిపోతల పథకము (భాగం) జూన్ 22 న, ముసురుమిల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు (భాగం) కి జూలై 1 న, జె.వి.ఆర్.కె. సూరంపాలెం రిజర్వాయర్ స్కీమ్ (భాగం) జూలై మొదటి వారంలో, పి.ఐ.సి.ఆర్.ఎమ్.సి.సర్కిల్, ఏలూరు పరిధిలో ప్రాజెక్టుల నికర ఆయకట్టు కి తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (భాగం) ద్వారా జూలై మొదటి వారంలో ఖరీఫ్ సాగు కు నీటి విడుదల కోసం ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.ఈ సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా జెడ్పీ చైర్మన్ వి. వేణుగోపాల రావు, డి సి సి బి చైర్మన్ ఆకుల వీర్రాజు, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్, ఇరిగేషన్ ఎస్ ఈ జీ. శ్రీనివాస రావు, ఇరిగేషన్,ఇతర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకల పై కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు




పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 29 ( ప్రజా పాలన ప్రతినిధి): టిడ్కో గృహాలను అర్హులైన లబ్ధిదారుల కాకుండా వైసీపీ కార్యకర్తలకు మంజూరు చేశార ని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ రవీంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన స్పందన కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు టిడ్కో గృహాల మంజూరులో జరిగిన అవకతవకల పై జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.అనంతరం డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.....టిడ్కో గృహాల లబ్ధిదారుల వివరాలను మారుస్తూ....అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్న వైసీపీ నాయకుల పై కోర్టులో కేసు వేశామని టిడ్కో గృహాలను నిలుపుదల చేయాలని కోర్టు గతంలో స్టే ఇచ్చిందన్నారు.కోర్టు స్టేను లెక్కచేయకుండా అర్హులైన లబ్ధిదారులకు కాకుండా వైసీపీ నాయకులకు,కార్యకర్తలకు టిడ్కో గృహాలను మంజూరు చేసిన జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రులు, ఆర్డీవో,ప్రభుత్వ అధికారులు కంటెంట్ ఆఫ్ కోర్టుకు పాల్పడ్డారని ఆరోపించారు. టిడ్కో గృహాల మంజూరులో అవినీతి,అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులకు కోర్టు ద్వారా నోటీసులు ఇస్తామని హెచ్చరించారు. రాజమండ్రిలో జరిగిన మహానాడుకు రాష్ట్ర ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని ప్రభుత్వం ఆంక్షలు విధించిన, ఆర్టీసీ బస్సులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన ప్రజలు లక్షల సంఖ్యలో పాల్గొన్నారన్నారు. మహానాడు వైసీపీ అధికారానికి చరమగీతం పాడే వెలనాడు అవుతుందని డా.చదలవాడ అరవింద బాబు ఆనందం వ్యక్తం చేశారు.మహానాడు వేదికగా నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో పై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు. మేనిఫెస్టోలో మహిళలకు, యువతకు,రైతులకు పెద్దపీట వేశారని ప్రతి ఆడపడుచుకు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు పెద్దన్నలా యోగక్షేమలు చూస్తారని డా.చదలవాడ తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాల మహిళలకు 1500 రుపాయలు ప్రతి నెలా బ్యాంకు ఖాతాలో వేస్తారన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకున్న సంవత్సరానికి 15000 రూపాయల తల్లుల ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు. రైతులకు ప్రతి సంవత్సరం పెట్టుబడి సాయం కింద 20000 రూపాయలు ఖాతాలలో జమ చేస్తారని,సబ్సిడీ పై విత్తనాలు,ఎరువులు పురుగు మందులు అందిస్తారన్నారు.టీడీపీ అధికారంలో ఉండే ఐదు సంవత్సరాలలో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగులకు ఉపకార వేతనం కింద 3000 రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. మహిళలకు సురక్షితమైన, సుఖవంతమైన ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితమని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ రెండున్నర లక్షల కోట్లుకు తీసుకొచ్చి భవిష్యత్తు గ్యారంటీ పేరుతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. నారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్త విధానానికి జీవం పోశారని ఎంత మంది పిల్లలు ఉన్నా స్థానిక సంస్థల్లో పోటీ చేసే విధానాన్ని తీసుకురావడం ప్రజలందరూ స్వాగతిస్తున్నారన్నారు.చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో పై అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని,రాజమండ్రి లో నిర్వహించిన మహానాడుతో వైసీపీ అవినీతి,అక్రమాల పై ప్రజలు మరింత వ్యతిరేకతతో ఉన్నారన్నారు.ఎప్పుడు ఎన్నికలు జరిగినా అవినీతి,అక్రమాలకు నేలవైన వైసీపీని ఓడించి సంక్షేమ సారథిగా పాలన సాగించే చంద్రబాబును గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని డా.చదలవాడ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులిమి రామిరెడ్డి,చింతిరాల బాలు,పెరికాల రాయప్ప, సుభాని,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సేవ ఒక్కటే మనుషుల్ని కలిపే శక్తి అని అఖండ ఫౌండేషన్ సెటిలర్ కళ్ళం హరినాథ్ రెడ్డి



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 29: అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల పాత బస్టాండ్ ఆవరణలో 6 వ రోజు ఉచిత మజ్జిగ పంపిణీ చలివేంద్రాన్ని సోమవారం కళ్ళం హరినాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళ్ళం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ.భానుడి ప్రతాపంతో భగభగ మండుతున్న వేసవిలో ప్రజలకు చల్లని మజ్జిగ అందించి వారికి ఉపశమనం కలిగిస్తున్న అఖండ ఫౌండేషన్ కు అభినందనలు తెలిపారు. ఎదుటివారికి సాయపడటం, ఆపదలో ఉన్నవారికి చేయూతను అందించడం ద్వారా మానవుడు తన లోని దైవాన్ని దర్శించగలుగుతాడని, తద్వారా పరిపూర్ణమైన జీవనాన్ని కొనసాగించి ఉత్తమ గతులు పొందగలుగుతారన్నారు. నిస్వార్థమైన సేవా కార్యక్రమాల్ని చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తున్న అఖండ కార్యక్రమాల పట్ల అభినందనలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాల పరంపరకు తన వంతు మద్దతును తప్పకుండా అందిస్తానని స్పష్టం చేశారు.అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ నేతృత్వంలో జరుగుతున్న ఈ ఉచిత మజ్జిగ పంపిణీ చలివేంద్రంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, కార్యదర్శి బాలకృష్ణ తదితరులు నిర్వహణ బాధ్యతలను చేపట్టారు.ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, గొర్ల ఆంజనేయ ప్రసాద్, సీనియర్ అడ్వకేట్ చెల్లా రాజు, కురువ వీరేష్, పలువురు పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీగా ఎస్.కె. చంద్రశేఖర్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 29 (ప్రజాపాలన ప్రతినిధి) పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపిఎస్ ని పల్నాడు జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ గా నియమితులైన చంద్ర శేఖర్ మర్యాద పూర్వకంగా పుష్ప గుచ్చం తో కలిసారు.ఇటీవల జరిగిన సాధారణ అదనపు ఎస్పీ ల బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లా క్రైమ్ విభాగం అదనపు ఎస్పీ గా చంద్ర శేఖర్ ని నియమించడం జరిగింది. పల్నాడు జిల్లా క్రైమ్ విభాగం అదనపు ఎస్పీ గా చంద్ర శేఖర్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మర్యాదపూర్వకంగా పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపిఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇళ్లల్లో పగలు మరియు రాత్రి సమయాలలో జరిగిన దొంగతనాల పట్ల దృష్టి సారించి, సదరు నేరాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిందితులను త్వరగా పట్టుకొని చోరీ సొత్తును రికవరీ చేయాలని, దొంగతనాలు, దోపిడీలు తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా జైలు నుండి విడుదలైన ముద్దాల కదలికలపై నిరంతర నిఘా పెట్టాలని సూచించారు.పల్నాడు జిల్లా క్రైమ్ విభాగం అదనపు ఎస్పీ గా నియమితులైన చంద్ర శేఖర్ హనకనహల్ గ్రామం కనేకల్లు మండలం అనంతపురం జిల్లాకు చెందినవారు. ఈయన 1989 బ్యాచ్ లో ఎస్సైగా సర్వీస్ ప్రారంభించి ఎస్సైగా మరియు సిఐ.గా విధులు నిర్వహించి అనంతరం డిఎస్పీగా ప్రమోషన్ పొంది ఇంటిలిజెన్స్ నందు, కడప స్పెషల్ బ్రాంచ్ నందు, ఏసీబీ నందు రేణిగుంట డిఎస్పీగా అనంతరం తిరుపతి స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వహించారు. ఈయనను పదోన్నతిపై ఇటీవల జరిగిన రాష్ట్రవ్యాప్త అదనపు ఎస్పీల బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లాకి బదిలీ చేశారు.

## ట్రాఫిక్ నియంత్రణ ఆదేశాలు ఇచ్చిన రవాణా శాఖ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమారి

బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 29కమిషనర్ ఆదేశానుసారం బాపట్ల లో మిషన్ లైఫ్ అనే కార్యక్రమం జరిగినదిఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు డా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రవాణా శాఖ సిబ్బంది మరియు పట్టణ ట్రాఫిక్ పోలీసులు సంయుక్తం గా నిర్వహించిన కార్యక్రమంలో బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమారి వాహన చోదకులకు ట్రాఫిక్ నియంత్రణ సిగ్నల్ ప్రదేశాల వద్ద తమ వాహనాలను ఆపినప్పుడు తమ వాహనా ఇంజన్ ఆపు కుండా రన్నింగ్ లో ఉండటంవల్ల పెట్రోల్ ఖర్చువుతు ఆర్థిక భారం పెరుగుతుందని ఆ వాహనాల నుండి వెలువడే కాలుష్యం వల్ల వాతావరణంలో పెను మార్పులు జరుగుతూ మన ఆరోగ్యానికి పెను ప్రమాదంగా మారుతుంది అంతేకాకుండా ఓజోన్ పొర దెబ్బతింటు అధిక ఉష్ణోగ్రత లు వెలువడటం వల్ల ప్రకృతికి సంబంధించిన విపత్తులు ఎదురవుతాయి అని అందువలన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మీ వాహనాలను సిగ్నల్ వద్ద ఆపినప్పుడు ఇంజిన్ ఆపి ఉంచాలని ఆమె తెలియపరిచారు అంతేకాకుండా రోడ్డుమీద వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మద్యం తాగి వాహనాలు నడపరాదని అట్లా నడిపి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడి జీవితం పాడు చేసుకోవద్దని సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయుటం ప్రమాదకరమని ఆమె తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి వారి సిబ్బంది మరియు పట్టణ ట్రాఫిక్ పోలీస్ వారు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.



# విశాఖలో కదంతొక్కిన పాత్రికేయులు

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి
## 9 డిమాండ్లతో ఆందోళన..కలెక్టర్కు వినతిపత్రం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి మే 29:విశాఖపట్నం,మే29! జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం విశాఖలో పాత్రికేయులు కదంతొక్కారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్కాస్ట్ జర్నలిస్టుల(ప్రభుత్వ గుర్తింపు పొందిన) అసోసియేషన్ల రాష్ట్ర కార్యవర్గాలు ఇచ్చిన పిలుపు మేరకు విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో తొలుత జిల్లా పౌరసంబంధాల శాఖ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున జర్నలిస్టులు ఆందోళన నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున్కు వీరంతా సంయుక్తంగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, అర్బన్ అధ్యక్షుడు పి.నారాయణలు మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్స్డేను పురస్కరించుకుని రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు తొమ్మిది డిమాండ్లతో కూడిన వినతిపత్రం కలెక్టర్కు అందజేశామన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, వెంటనే కేటాయించాలని, జీవో నెంబర్38లో మార్పులు చేసి అర్హులైన వారందరికీ అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని, సీనియర్ జర్నలిస్టులకు ఫెన్షన్ సదుపాయం మంజూరు చేయాలని, ప్రమాదబీమా కార్డులు పునరుద్దరించాలని, జర్నలిస్టులపై దాడుల నియంత్రణకు అటాక్స్ కమిటీలు పునరుద్దరించాలని,కార్మిక బీమా వర్తింపజేయాలి. జర్నలిస్టు కమిటీలు ఏర్పాటు చేయాలని, అన్నీ కమిటీల్లో ఏబీడబ్ల్యూజేఎఫ్, ఏపీబీజేఏ కు ప్రాతినిధ్యం కల్పించాలని,.మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల అవార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల ఆరోగ్య బీమా అమలుపై సమీక్షకు కమిటీని నియమించాలని తాము వినతిపత్రం ద్వారా కోరడం జరిగిందన్నారు. ఆయా అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తన పరిధిలో ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించి మిగిలిన డిమాండ్లపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్ష పి నారాయణ్, ఏపీబీజేఏ విశాఖ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావులు, జి. శ్రీనివాస్,ఇతర నేతలు ఎ. సాంబశివరావు, బి. సీతారామమూర్తి, మధు,వై. రామకృష్ణ, ఎన్. రామకృష్ణ మురళీకృష్ణ, కామన్న,సుజాత మూర్తి, రమణమ్మ, చింతా ప్రాస్రభాకరరావు, శివరాం, గోడబ రాంబాబు, సత్యనారాయణ, నాయుడు, రంగధామం కృష్ణమూర్తి నాయుడు, నగేష్, పండా ప్రకాష్,ఆనంద్, కె. వి. శర్మ, రవి శంకర్,అంబటి శేషు తదితరులు పాల్గొన్నారు .

## చంద్రబాబు చేస్తున్న మోసమైన మాటలకు ప్రజలు నమ్మే రోజులు పోయాయి

### నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట .మే 29 .(ప్రజా పాలన ప్రతినిధి): 2014 ఎన్నికలలో పెట్టిన మేనిఫెస్టోను కొత్తగా 2024 ఎన్నికల ముందు కొత్త మేనిఫెస్టోగా చంద్రబాబు ప్రవేశపెట్టాడని రాష్ట్ర ప్రజలను తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను చంద్రబాబు మోసం చేస్తున్నాడని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ప్రజలను మోసం చేసిన చంద్రబాబు మళ్ళీ మోసపూరితమైన వాగ్దానాలను ఇస్తూ వస్తున్నాడని అన్నాడు .గత ప్రభుత్వంలో 87 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తానని కేవలం 14 వేల కోట్లు రుణమాఫీ చేశారని అన్నారు .డ్వాక్రా మహిళలు రైతులను మోసం చేసిన చరిత్ర చంద్రబాబు అని అన్నారు. వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత గత నాలుగు సంవత్సరాలుగా ఇచ్చిన హామీలను 98% ప్రజలకు చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో నిరుద్యోగులను నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఎన్నికల ఆరు నెలల ముందు ఇచ్చాడని పెన్షన్లు ఎన్నికలకు రెండు నెలలు ముందు మహిళలకు పసుపు కుంకుమ రెండు నెలల ముందు ఇచ్చి 2019 ఎన్నికలకు వచ్చాడని చంద్రబాబు చేసిన హామీలను ప్రజలు నమ్మక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. చంద్రబాబు 2014 నుండి 2019 వరకు కేవలం 35 వేల ఉద్యోగాలు ఇచ్చారని వైయస్ జగన్మోహన్ రెడ్డి గత నాలుగు సంవత్సరాల నుండి మూడు లక్షల అరవై వేల ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి ఎంతోమంది నిరుద్యోగ యువకులకు జీవనోపాధి చూపించారని అన్నారు. సచివాలయాల ద్వారా 1,39 వేల పోస్టులు మెడికల్ అండ్ హెల్త్ లో 44 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత వైయస్ జగన్ కే దక్కుతుందని అన్నారు .త్వరలో గ్రూప్ వన్, డీఎస్సీ కూడా నిర్వహిస్తామని అన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను చిత్తు కాగితంలా బుట్టలో వేశాడని మేనిఫెస్టో అంటే చంద్రబాబుకి గౌరవం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి 2019లో మేనిఫెస్టో ఒక భగవద్గీత ఒక ఖురాన్ ఒక బైబిల్ లాగా చూస్తున్నారని అన్నారు. ఎంతో మంది నిరుద్యోగ యువకులు దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారంటే అది వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్ చలవేనని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడు కాపీ కొట్టి అమ్మఒడి పథకంలో జగన్ ప్రభుత్వం సంవత్సరానికి 15000 రూపాయలు అందిస్తున్నారని అన్నారు దానిని కాపీ కొట్టి మహిళలకు నెలకు 1500 రూపాయలు అని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. చేయూత ద్వారా ప్రతి మహిళకు 18 వేల రూపాయలు ఇస్తుంటే తల్లికి వందనం అనే పేరుతో 15000 రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు . అప్పుల్లో ఉన్న ఆర్టీసీని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చంద్రబాబు చూశాడని. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత 6700 కోట్లు అప్పుల ఉన్న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి వాళ్లకు జీతాలు పెంచిన ఘనత జగన్ కే దక్కుతుందని అన్నారు. ఆల్ ఫ్రీ బాబు వచ్చాడని ప్రజలు చంద్రబాబు హామీలు నమ్మరని అన్నారు. సొంత మామనే వెన్నుపోటు పొడిచి తెలుగుదేశం పార్టీని లాగేసుకున్నారని అలాంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నాడు. జగన్మోహన్ రెడ్డి సిపిఎస్ ,మద్యపానం నిషేధం తప్ప అన్ని వాగ్దానాల నెరవేర్చారని అన్నారు వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మంగళవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వైయస్సార్ వైద్యశాల లింగంగుంట్ల కాలనీలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని అదేవిధంగా ఆసుపత్రి రోగులకు పళ్ళు రొట్టెలు పంచుతున్నామని తెలిపారు .ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ప్రసూతి వైద్య సేవలు మెరుగుపడాలి



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పూర్తిస్థాయిలో వైద్యుల నియామకం, వనరుల వసతుల, కల్పన జరిగిందని, క్లిష్టమైన కాన్పులు కూడా ఏరియా వైద్యశాల లోనే జరిగేలా, ప్రసూతి వైద్య సేవలు మెరుగుపడేలా వైద్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు ఆదేశించారు. సోమవారం ఏరియా వైద్యశాలలో జరిగిన అభివృద్ధి, వైద్యసేవల సమీక్షలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ నేత్ర శస్త్ర చికిత్సలకు సంబంధించిన ఆపరేషన్ థియేటర్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇక్కడే ఆపరేషన్ జరిగేలా కృషి చేయాలని సూచించారు. అభివృద్ధి కమిటీ సభ్యులు సేవా దృకృథంతో పనిచేస్తున్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్య బృందానికి సూచించారు. గతంలో కంటే ప్రస్తుతం పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది నియామకం జరిగిందని, సేవా భావంతో సహృదయంతో పని చేసి వైద్యశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో నూతనంగా వైద్యశాల సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మణరావు, గైనకాలజిస్ట్ గా విధుల్లో చేరిన సుజాతను అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంత్రి అంబటి సత్కరించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ , ఆర్ ఎం ఓ శోభారాణి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, వైద్యశాల సిబ్బంది తదితరులు ఉన్నారు

## ముస్లిం స్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ మే 29 ప్రజాపాలన ప్రతినిధి మండల పరి ధిలోని పల్లగిరి గ్రామంలో ముస్లిం స్మశాన వాటిక ప్ర హరీ గోడ నిర్మాణ పనుల నిమిత్తం15 వ ఆర్థిక సం ఘం నిధులునుండి రూ.5 లక్షల అంచనా వ్యయంతో పనులకు స్థానిక ఎమ్మెల్సీ మొండితో ఒక అరుణ్ కు మార్ శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూఅవసరమైన చోట స్మ శాన వాటిక లకు ప్రత్యేకంగా భూములను కేటాయి స్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్ర భుత్వంఅన్నారుగ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారన్నారు గడప గడపకు –మన ప్రభుత్వం” కార్యక్రమంలో ప్రజలు తెలి పిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తు న్నామన్నారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చా గంటి రవికిరణ్ రెడ్డి, ఎంపీటీసీ వేల్పుల రాము, కో ఆ ప్షన్ సభ్యులు అలీషా, మన్నెం దాసు, యార్లగడ్డ స త్యనారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## భీమిలి జీవీఎంసీ కార్యాలయం వద్ద ధర్నా




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి మే 29 : జివిఎంసి అధికారులు పాలకవర్గం కుట్ర పూరిత వైఖరి వలనే జీవీఎంసీ కార్మికులు2 9వ తేదీ సోమవారం ఒకరోజు టోకెన్ సమ్మె చేయవలసి వచ్చినది మున్సిపల్ కార్యాలయం నుండి గంటస్తంభం వరకు ర్యాలీ జరిగినది ర్యాలీ అనంతరం జీవీఎంసీ కార్యాలయం వద్ద ధర్నా జరిగినది ఈ ధర్నాన్ని ఉద్దేశించి సీఐటీయూ జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ 482 పోస్టులు వారసులకు ఇవ్వాలని క్లాప్ డ్రైవర్లు మలేరియా వెటర్నరీ నీటి సరఫరా యు జీడి చేసే కార్మికులకు కనీసం వేతనాలు 26000 చెల్లించాలని డిమాండ్ చేశారు భయంకరమైన కరోనాకాలంలో జనం పిట్టలు రాలినట్లు రాలిపోతుంటే పారిశుద్ధ్య కార్మికులు నీటి సరఫరా కార్మికులు యు జెడి చెత్త తరలించే డ్రైవర్లు ప్రజల కోసం తన ప్రాణాలను తెగించి పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ఉపాధి కల్పించకపోవడం దుర్మార్గం పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే జూన్ 19వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జూన్ కార్యదర్శి రవా నర్సింగ్ రావు యూనియన్ నాయకులు రామకృష్ణ రమణ ఏ అంజి బాబు బొడ్డు రాజు జై రాజేష్ సన్నీ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారించాలి: ఎపిడబ్ల్యుజెఎఫ్



మచిలీపట్నం కలెక్టరేట్ మే 29 ప్రజాపాలన జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపిడబ్ల్యుజెఎఫ్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ కు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్ట్ ల డిమాండ్స్ డే" లో భాగంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినతి పత్రం అందజేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార శాఖ ఇటీవల కొత్తగా తీసుకువచ్చిన ఉత్తర్వుతో అర్హులైన జర్నలిస్టులు అనేకమంది అక్రిడిటేషన్ సదుపాయం లేకుండా పోయిందన్నారు.ప్రస్తుతం గ్రామీణ ప్రాంతంలో పనిచేసే మండల విలేకరులు అందరూ అక్రిడిటేషన్ పొందేవారన్నారు. ఇప్పుడు సర్క్యులేషన్ పేరుతో నియోజకవర్గానికి రెండుకు తగ్గించారన్నారు. ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు మండల విలేకరికి అక్రిడిటేషన్ ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చినా జిల్లాల కమిటీలకు ఆదేశాలు అందకపోవడంతో ఆ హామీ అమలు కావడం లేదు. కనుక వెంటనే తదనుగుణంగా జిల్లాలన్నింటికీ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్ కు ఏ పి బిజెఎకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.అలాగే జర్నలిస్టులపై దాడులను నివారించేందుకు ప్రభుత్వం రాష్ట్ర హెూం శాఖ మంత్రి నేతృత్వంలో హైపవర్ కమిటీ, ఎస్.పిల ఆధ్వర్యంలో జిల్లాల్లో కమిటీలు వేసేందుకు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆ కమిటీ లను నియమించడం లేదని, తక్షణమే జర్నలిస్టులపై దాడుల నివారణకు వీలుగా హైపవర్ కమిటీని, జిల్లాల్లో ఎస్పి ఆధ్వర్యంలో కమిటీలను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టులకు గృహవసతి కల్పిస్తామని ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు వీలుగా రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు గృహవసతి కల్పించాలని కోరారు.అలాగే మచిలీపట్నంలో గతంలో ఇచ్చిన ఇళ్ళ స్థలాలకు పొజిషన్ చూపించాలని విజ్ఞప్తి చేశారు .వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర నాయకులు డి ఎస్ ఆర్ వి కె ప్రసాద్, మచిలీపట్నం కమిటి ప్రధాన కార్యదర్శి ఎస్ కె.షరీఫ్, మరియు సాయి,కె.జాకబ్,కొడాలి.శ్రీను లు ఉన్నారు.

## రాజధాని ప్రాంతంలో కృష్ణాయపాలెం లేఔట్ నందు ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆర్కే...



మంగళగిరి ప్రజాపాలన ప్రతినిధి : రాజధాని ప్రాంతం కృష్ణాయపాలెం లే అవుట్ నందు ఈరోజు మధ్యాహ్నం 4.00 గంటలకు చిర్రావురూ, గుండిమెడ, ప్రాతూరు, కొలనుకొండ సచివాలయాల పరిధిలో 435 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆర్కే ఇళ్ళ పట్టాలను అందజేశారు. లబ్ధిదారులు గత ఎన్నో సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నామని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు దయతో ఈరోజు తమకు సొంత ఇల్లు కల నెరవేరుతుందని సీఎం కు, ఎమ్మెల్యే ఆర్కే కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు స్ఫూర్తిని నింపాయి: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మే 29, ప్రజాపాలన : విశ్వ విఖ్యాత, నట సార్వభౌమ, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు ప్రజల్లో స్ఫూర్తిని నింపాయని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు అన్నారు. పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా, గ్రామ గ్రామాన వాడవాడలా శత జయంతి వేడుకలు నిర్వహించిన తీరు అమోఘమ న్నారు. ఆరు మండలాలోని, అన్ని గ్రామాలలో కనీ వినీ ఎరుగని రీతిలో, అంబరాన్నంటేలా నిర్వహించడం గొప్ప అనుభూతి అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో, అన్ని కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిర్వహించాలన్నారు. సమైక్యంగా అన్ని వర్గాల ప్రజలు ఈ వేడుకల్లో పాల్గొనడం శుభ పరిణామం అన్నారు. ఈ వేడుకలను అత్యద్భుతంగా నిర్వహించిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎన్టీఆర్ అభిమానులకు, సహకరించిన వారికి, ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదని, తెలుగు ప్రజల గుండె చప్పుడని కొనియాడారు. ప్రజలందరి హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న ఏకైక వ్యక్తి అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో రానున్న రోజుల్లో, ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం, సర్వతోముఖాభివృద్ధికి, ప్రతి ఒక్కరు పనిచేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తెలుగువారి పౌరుషాన్ని ప్రపంచ నలుమూలలా చాటిన, ఎన్టీఆర్ అందరికీ ఆదర్శం అన్నారు. ఆయన బాటలో నడుస్తున్న చంద్రబాబుకు అండ గా ఉండాలని కోరారు. ప్రతి కార్యకర్త రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి శంఖారావం పూరించాలన్నారు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు తెలుగు ప్రజల్లో ఉత్తేజాన్ని, చైతన్యాన్ని తీసుకు వచ్చాయన్నారు. శత జయంతి వేడుకలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు మహిళల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

నూజివీడు, మే 29, ప్రజాపాలన ప్రతినిధి: మహానాడు వేదికగా మహిళలకు మహాశక్తిలో భాగంగా మహిళాభివృద్ధికి చంద్రబాబు మేనిఫెస్టోలో హామీలు ఇచ్చిన నేపథ్యంలో టిడిపి కార్యాలయంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో జిల్లా స్థాయిలో మహిళలకు ఉచిత ప్రయాణం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతి నెల 1500 మంజూరు చేయడం, తల్లికి వందనం పథకం కింద పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి 15000 మంజూరు, దీపం పథకంలో భాగంగా ప్రతి ఆడపడుచుకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచిత అందిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారం నిరోధక చట్టం తరహాలో బీసీ వర్గాల వారిపై దాడులు అత్యాచారం నిరోధానికి బీసీల రక్షణ చట్టం, బీసీల అభివృద్ధికి ఏం చేయాలో పార్టీలో అంతర్గతంగా చర్చించి ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో తెలుగు మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు యనమదల ఉషారాణి, 12 వార్డ్ కౌన్సిలర్ తిరుమలశెట్టి సాధన లక్ష్మి ప్రవంతి, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళ నాయకురాలు గొల్లు దుర్గాదేవి, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు యనమందల సృజనా చౌదరి, రాష్ట్ర తెలుగు మహిళ నాయకురాలు ముద్రగోల్ల జయలక్ష్మి, నూజివీడు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు పర్వతనేని పుష్ప లత గారు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ.రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

టెండరు ప్రకటన నం.05/WWS/RYPS/2023-24, తేది: 29-05-2023

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్/RYPS, దక్షిణ మధ్య రైల్వే, వ్యాగన్‌వర్క్‌షాప్, గుంటుపల్లి-521241 వారు ఇ-టెండరు కోరుచున్నారు.

**టెండరు నోటీసు నం.** 05/WWS/RYPS/2023-24, తేది: 29-05-2023, **టెండరు నం.** GR/M/197/Painting/05/2023-24, **వివరణ:** వర్క్ షాప్, గుంటుపల్లి, దక్షిణ మధ్య రైల్వే వద్ద "BCN/BCNA/BCNHL వ్యాగన్లపై పూర్తిగా పెయింటింగ్ & అన్నిరకాల వ్యాగన్ల కొరకు బోగి స్ప్రింగ్ సెట్ల యొక్క పెయింటింగ్". **పరిమాణం:** 1090 BCN/BCNA వ్యాగన్లు, 1630 BCNHL వ్యాగన్లు మరియు 28.290 బోగి స్ప్రింగ్ సెట్లు. **పూర్తిచేయు కాలం:** 24 నెలలు. **టెండరు విలువ:** రూ.1,72,39,096.78 (ఒక కోటి డెబ్బై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల తొంభై ఆరు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే). **డిపాజిట్ చేయాల్సిన బయానా:** రూ.2,36,200/- (రెండు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల రూపాయలు మాత్రమే). **టెండరు డాక్యుమెంట్ ధర:** ఉచితం. **ఆఫర్ చెల్లుబాటు:** తెరుచు తేదీ నుండి 60 రోజులు. **టెండరు రకం:** IRGCC-2022చే రూపొందించబడిన పనుల టెండర్. **టెండరింగ్ విధానం:** ఓపెన్ టెండరు-సింగిల్ ప్యాకెట్. **ఇదే తరహా పని:** వర్తిస్తుంది. **బిడ్ ముగింపు తేదీ & సమయం:** 22-06-2023న 15.00 గం.లు. **బిడ్ తెరుచు తేదీ & సమయం:** 22-06-2023న 15.15గం.లు. **టెండరు డాక్యుమెంటు మరియు సవరణ (ఏదైనా ఉంటే):** వెబ్‌సైట్ http://www.ireps.gov.inను దర్శించండి.

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్, WWS/గుంటుపల్లి
A0804
తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inను దర్శించండి.
PUB/0567

## సమస్యల పరిష్కారానికి గళమెత్తిన జర్నలిస్టులు



నూజివీడు, మే 29, ప్రజాపాలన ప్రతినిధి: ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్టులు నిరసన గళం ఎత్తారు. జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. "జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, జర్నలిస్టులకు ప్రభుత్వమే గృహ నిర్మాణాలు చేయాలి, జర్నలిస్ట్ కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య, కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందించాలి" అని పాత్రికేయులు నినాదించారు. అనంతరం సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నూజివీడు నియోజకవర్గ అధ్యక్షులు ఎండి అలి అబ్బాస్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సమస్యలు పరిష్కారం కాక జర్నలిస్టులు సతమతమవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ఫోర్త్ ఎస్టేట్ గా సమాజంలో గుర్తింపు పొందిన పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు, గృహ నిర్మాణాలు అందిస్తామని చెప్పడమే కానీ చేసింది లేదన్నారు. ఇప్పటికైనా ఆ వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలన్నారు. మేనేజ్మెంట్ సూచించిన జర్నలిస్టులకు ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేయాలని, జిల్లాల పునర్విభజన నేపథ్యంలో గందరగోళం ఏర్పడకుండా ప్రతి జర్నలిస్టుకి రాష్ట్రస్థాయి ఆర్టీసీ ఉచిత బస్సు పాస్, రైల్వే పాసులను అందించాలని డిమాండ్ చేశారు. ఏ విధమైన వేతనాలు తీసుకోకుండా సామాజిక స్పృహతో ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వం భరోసా కల్పించాలన్నారు. పూర్తిగా నిర్లక్ష్యానికి గురైతే రాబోవు కాలంలో పాత్రికేయులు ఉండబోరని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయులపై జరుగుతున్న దాడులలో సుప్రీంకోర్టు సూచనల మేరకు దోషులపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ కోశాధికారి అబ్బదాసరి వసంతరావు, పోలిమెట్ల జాన్ ప్రకాష్, కసుకుర్తి నాగార్జున చౌదరి, కంభం రవిశేఖర్, రవికాంత్, రుద్రపాటి ప్రసాద్, మాపర్తి జీవన్ ప్రసాద్, బ్రహ్మం, కుమార్, రమేష్, వెంకటేష్, శివ పాల్గొన్నారు.

## వేంపాడు భూములలో సాగుదారులకు హక్కు కల్పించాలి



నూజివీడు, మే 29, ప్రజాపాలన ప్రతినిధి: జీవో నెంబర్ 79, 102 లను రద్దు చేయాలని సిపిఎం అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో నూజివీడులోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణములో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర కు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ మాట్లాడుతూ దొడ్డిదారిన ప్రభుత్వం తెచ్చిన జీవోలను రద్దుచేసి, ఎండోమెంట్ అధికారుల నిరంకుశ ధోరణి, వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. వేంపాడు భూములలో సాగుదారులకు హక్కులు కల్పించాలన్నారు. గడచిన 80 ఏళ్లుగా వేంపాడు ఈనాం భూములను నమ్ముకొని సాగు చేస్తున్న సన్న, చిన్న కారు రైతాంగాన్ని ఎండోమెంట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిస్థాయిలో మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేంపాడు భూములకు సంబంధించి అధికారులు, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. పేదల సాగులో ఉన్న 3356 ఎకరాల భూమికి దేవస్థానానికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కొందరు స్వార్థపరులు, అధికారులు కుమ్మక్కై బక్క చిక్కిన రైతన్నలను నిలువునా మోసగిస్తున్నారని వివరించారు. రెవెన్యూ, ఎండోమెంట్, ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీలకు చెందిన నాయకులు ఒకే వేదికపై వేంపాడు భూముల సమస్య పరిష్కారం అయ్యేవరకు నిరంతరాయంగా చర్చలు కొనసాగించాలన్నారు. అప్పుడే నిజానిజాలు బహిర్గతం అవుతాయని, కోర్టు తీర్పులను పూర్తిగా అర్థం చేసుకొని అమలు పరచాలన్నారు. కోర్టు తీర్పులకు సైతం వక్ర భాష్యం చెబుతూ ఉన్నతాధికారులను సైతం పక్కదారి పట్టిస్తున్నారని వాపోయారు. సాగులో ఉన్న నిజమైన పేద రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రైతన్నలకు భూ హక్కులు కల్పించే వరకు వివిధ దశలలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ భూములను నమ్ముకుని దశాబ్దాలుగా 200 కు పైగా స్థానిక కుటుంబాలు జీవిస్తున్నాయని, వారికి అన్యాయం జరిగితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామంటూ హెచ్చరించారు. ఈ ఆందోళనలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలందరి చల్లని దీవెనలతో దిగ్విజయంగా నాలుగేళ్ల పాలన: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

**బీఆర్టీఎస్ రోడ్డు నుంచి కండ్రిక వరకు సాగిన భారీ బైక్ ర్యాలీ**



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పటికప్పుడు రెట్టింపు చేసుకుంటూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. చారిత్రాత్మక విజయంతో వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం బీఆర్టీఎస్ రోడ్డులోని గాయత్రీ కన్వెన్షన్ సెంటర్ నుంచి కండ్రిక వరకు పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసంద్రంగా సాగిన ర్యాలీ ఆసాంతం జైజగన్ – జైజై జగన్ నినాదాలతో హోరెత్తింది. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే నిజమైన సంక్షేమం, అభివృద్ధి అని శాసనసభ వేదికగా చెప్పడమే కాకుండా, ఆ దిశగా చర్యలు చేపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. పాలనలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు నూతన విధానాలకు శ్రీకారం చుడుతూ ముందుకు సాగుతోందని చెప్పారు. అన్ని రంగాల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జన్మభూమి కమిటీలు వంటి అవినీతి వ్యవస్థలను కాకుండా వాలంటీర్ల వ్యవస్థతో ప్రజలకు పారదర్శకంగా పాలనను అందిస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు 98 శాతానికి పైగా హామీలను అమలు చేయడంతో పాటుగా.. మేనిఫెస్టోలో పేర్కొనని మరెన్నో హామీలను అమలు చేశామన్నారు. రైతులు, కార్మికులు, మహిళలు, యువత ఇలా అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకనుగుణంగా వారి అభ్యున్నతికి అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతిఆయోగ్ సైతం ప్రశంసించడం జరిగిందన్నారు. ఇలా చెప్పిందల్లా చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి లాంటి నాయకుడు తమకు ముఖ్యమంత్రిగా లభించినందుకు రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని.. జననేత నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనసారా దీవిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పాలన చిరకాలం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్ని కుయుక్తులు పన్నినా 2024 సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయమని ధీమాను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజా రెడ్డి, కార్పొరేటర్లు శర్వాణి మూర్తి, బాలి గోవింద్, కొంగితల లక్ష్మీపతి, యరగొర్ల తిరుపతమ్మ, కుక్కల అనిత, నాయకులు అలంపూర్ విజయ్, ఆత్మకూరు సురేష్, ఒగ్గు విక్కీ, వెన్నం రత్నారావు, హఫీజుల్లా, బంకా భాస్కర్, బత్తుల దుర్గారావు, బెవర నారాయణ, ఉమ్మడి వెంకట్రావు, కనపర్తి కొండా, పెనుమత్స సత్యం, ఇసరపు రాజా రమేష్, గుండె సుందర్ పాల్, ఒగ్గు గవాస్కర్, నందెపు సురేష్, దేవిరెడ్డి రమేష్ రెడ్డి, ఉద్దంటి సురేష్, కాళ్ళ ఆదినారాయణ, బెజ్జం రవి, మేడేపల్లి ఝాన్సీ, ఎస్.కె ఇస్మాయిల్, అక్బర్, కురిటి శివ, నాయక్, తోపుల వరలక్ష్మి, బాజీ, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన పాత్రికేయుడు చంద్రశేఖర్



నూజివీడు, మే 29, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు నియోజకవర్గ పరిధిలోనిఆగిరిపల్లిలో గుండెపోటుతో మృతి చెందిన పాత్రికేయుడు ఏ చంద్రశేఖర్ కు సోమవారం పలువురు ఘన నివాళి అర్పించారు. నూజివీడు పాత్రికేయులు చంద్రశేఖర్ మృతదేహానికి పూలమాలవేసి మృతునికి సంతాపం తెలియజేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సుంకర శ్రీనివాస్, రుద్రపాటి ప్రసాద్, కసుకుర్తి నాగార్జున చౌదరి, పొలిమెట్ల జాన్ ప్రకాష్, మాపర్తి జీవన్ ప్రసాద్, రవికాంత్, రామకృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సి.ఆర్. మీడియా అకాడమీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సెమినార్




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి మే. 29: ప్రభుత్వ నాలుగేళ్ల పరిపాలన – తీరు తెన్నులు పై స్థానిక సి.ఆర్. మీడియా అకాడమీ కార్యాలయం లో మంగళవారం (30.05.2023) 10 గంటలకు సెమినార్ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. వై.ఎస్. జగన్ మోహన రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 2019 మే నెల 30 వ తేదీన ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆ ప్రకటనలో ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన పరిపాలనా సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు పేదలకు అందడం మొదలై నాలుగేళ్లు పూర్తయ్యాయని ఆయన అన్నారు. ఈ పరిస్థితుల పై విశ్లేషణకు మేధావులు, జర్నలిస్టులతో "రౌండ్ టేబుల్ సెమినార్ " నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సెమినార్ లో అధికార భాషా కమిటీ చైర్మన్ పి. విజయ బాబు, ఆంధ్రా కళాశాల రిటైర్డ్ లెక్చరర్ ప్రొఫెసర్ ఎం.సి.దాస్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఈ. శ్రీనివాస రెడ్డి,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగ అధిపతి డా. జి. అనిత, సీనియర్ జర్నలిస్టులు నిమ్మరాజు చలపతి రావు, వి.వి.ఆర్. కృష్ణం రాజు, కె.బి.జి. తిలక్, ఎన్.టి.వి. సీనియర్ జర్నలిస్ట్ రెహనా బేగం,దూర దర్శన్ న్యూస్ ప్రెజెంటర్ లక్ష్మి పోరంకి, సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ మామిడిపల్లి బాల గంగాధర తిలక్ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు..

## అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు: జస్టిస్ కాంతారావు

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి : పలుమార్లు హెచ్చరించినప్పటికీ రాష్ట్రంలోని విద్యాసంస్థలు తమ తీరు మార్చుకోవడం లేదని పాఠశాల విద్య నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఆర్. కాంతారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు, ఉద్యోగులకు జీతాలు చెల్లించే విషయంలో కమిషన్ మరియు ప్రభుత్వం ఇది వరకే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అయినా ఇంకా ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయని ఆయన పత్రికా ప్రకటనలో తెలిపారు. కోవిడ్ నేపథ్యంలో ఆన్లైన్ క్లాసులు ప్రారంభించిన కొన్ని విద్యాసంస్థలు అధిక ఫీజు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఆన్లైన్ క్లాసులకు అనుమతి ఇచ్చినంత మాత్రాన ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులు వసూలు చేసుకోమని చెప్పినట్లు కాదని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలు తప్పనిసరిగా గత సంవత్సరం ట్యూషన్ ఫీజు మాత్రమే కట్టించుకోవాలని తెలిపారు. అది కూడా వాయిదాల్లో చెల్లించే అవకాశాన్ని తల్లిదండ్రులకు ఇవ్వాలని జస్టిస్. కాంతారావు స్పష్టం చేశారు. దీనికి అదనంగా ఎలాంటి ఫీజులు వసూలు చేయరాదని హెచ్చరించారు. మరోవైపు మార్చి నెల నుంచి ఈ ప్రైవేటు విద్యాసంస్థలు ఉపాధ్యాయులను, ఇతర సిబ్బందిని మౌఖిక ఆదేశాలతో ఉద్యోగాల నుంచి తొలగించినట్లు, జీతాలు ఇవ్వట్లేదని ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. తక్షణమే సిబ్బందికి జీతాలు అందించాలని, తొలగించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. దీన్ని బేఖాతరు చేసే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డి ఈ ఓ లు, ఆర్జేడీ లు, ఆర్ ఐ వో లు తమ పరిధిలో తల్లిదండ్రులతో, ప్రైవేట్ ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న, ఉద్యోగులకు జీతాలు ఇవ్వని విద్యాసంస్థలను గుర్తించాలని ఆయన సూచించారు. తమ స్థాయిలో సమస్యల పరిష్కారానికి ఒక హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉల్లంఘనలకు పాల్పడిన విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రైవేటు ఉపాధ్యాయులు తమ సమస్యలను నేరుగా రాష్ట్ర పాఠశాల విద్య నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ కు కూడా తెలియ చేయవచ్చని జస్టిస్ కాంతారావు వెల్లడించారు. 9150381111 కు ఫోన్ ద్వారా (ఫోన్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, ప్రభుత్వ పని దినాల్లో మాత్రమే అందుబాటులో ఉంటుంది), apsermc2020@gmail.comకు ఈ – మెయిల్ ద్వారా, www.apsermc.ap.gov.in పోర్టల్ లో గ్రీవెన్స్ అనే లింక్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## పవర్ ఫుల్

# పోస్టర్ ను రిలీజ్ చేసిన "బ్రో" మేకర్స్!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ తొలిసారి బ్రో అనే బిగ్గి కోసం చేతులు కలిపారు. సముద్రఖని దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 28, 2023న భారీగా థియేటర్ల లో విడుదల కానుంది. ఈ హీరోలు ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో ఉన్న పవర్ ఫుల్ పోస్టర్‌ను మేకర్స్ నేడు విడుదల చేశారు. తాజా పోస్టర్‌లో వీరిద్దరూ సూపర్ స్టైలిష్ గా కనిపిస్తున్నారు. ఈ పోస్టర్ ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటుంది. హీరోల అభిమానులు వారిని కలిసి చూడటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రియా ప్రకాష్ వారియర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బ్రహ్మానందం, రోహిణి మొల్లేటి, సుబ్బరాజు, తనికెళ్ల భరణి, రాజా చెంబోలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి త్రివిక్రమ్ స్క్రిప్ట్ రాశారు. జీ స్టూడియోస్‌తో కలిసి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ కామెడీ డ్రామాను భారీ స్థాయిలో నిర్మించింది. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.

# ది వన్ అండ్ ఓన్లీ సాయి పల్లవి..!



ఈ తరం నటీమణుల్లో సహజత్వానికి దగ్గరగా తమ పాత్రకు పూర్తి స్థాయిలో న్యాయం చేసేది ఎవరని చెప్పుకునే పేర్లలో సాయి పల్లవి ఒకరు. ఆమె చేసిన సినిమాలు.. ఎంచుకున్న పాత్రలు చూస్తే ఆమె ఎంత సహజ నటి అన్నది అర్థమవుతుంది. మలయాళంలో ప్రేమమ్ సినిమాతో మెప్పించిన సాయి పల్లవి తెలుగులో భానుమతి పాత్రలో ఇక్కడ ఆడియన్స్ ని ఫిదా చేసింది. టాలీవుడ్ ఎంట్రీ తర్వాత సాయి పల్లవి ఇమేజ్ మారిపోయింది. మిగతా భాషల్లో ఏమో కానీ తెలుగు సినిమాల్లో సాయి పల్లవి మంచి పాత్రలు చేస్తూ వచ్చింది. శ్యామ్ సింగ రాయ్ విరాటపర్వం ఇలా తన నటనతో ప్రేక్షకులను తన అభిమానులుగా చేసుకుంది సాయి పల్లవి. ఓ పక్క యాక్టర్ గా కెరీర్ కొనసాగిస్తూనే డాక్టర్ కోర్స్ చేసింది సాయి పల్లవి. ప్రేమం తర్వాత ఆమె జార్జియా వెళ్లి ఎం.బి.బి.ఎస్ చేసింది. సాయి పల్లవి నటించిన ప్రేమమ్ సినిమా నేటితో 8 ఏళ్లు పూర్తి చేసుకుంది. హీరోయిన్ గా సాయి పల్లవి కెరీర్ మొదలై ఎనిమిది ఏళ్లు అవుతుందన్నమాట. అయితే ప్రేమం కన్నా ముందు సాయి పల్లవి కస్తూరి మాన్ ధామ్ ధూమ్ సినిమాల్లో చిన్న పాత్ర చేసింది సాయి పల్లవి. అంతేకాదు పలు టీవీ డాన్స్ షోస్ లో కూడా సాయి పల్లవి టాలెంట్ చూపించింది. డాన్స్ అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం ఉంది కాబట్టే ఆమె చేస్తున్న సినిమాల్లో పాటలకు అంత ప్రాధాన్యత ఉంటుంది. సాయి పల్లవి సినిమాలో ఉందంటే ఆ సినిమా సంథింగ్ స్పెషల్ అన్న క్రేజ్ తెచ్చుకుంది. అంతేకాదు ఆమె సినిమాలోని ఏదో ఒక సాంగ్ యూట్యూబ్ లో వంద మిలియన్ వ్యూస్ రాబట్టాల్సిందే. ఈతరం హీరోయిన్స్ లో ఎవరికీ లేని మరో క్వాలిటీ సాయి పల్లవిలో ఉంది. అదేంటి అంటే హిట్ పడగానే రెమ్యునరేషన్ డబుల్ చేస్తుంటారు కానీ ఆమె అలా చేయదని టాక్. అంతేకాదు గ్లామర్ షో విషయంలో కూడా సాయి పల్లవి దూరంగా ఉంటుంది. తను చేస్తున్న సహజ పాత్రలకు మేకప్ లెస్ తో సహజంగానే కనిపిస్తుంది సాయి పల్లవి. విరాటపర్వం తర్వాత తెలుగులో సినిమా ఓకే చేయని సాయి పల్లవి కావాలని గ్యాప్ ఇవ్వలేదు అలా వచ్చిందని అంటుంది. ప్రస్తుతం తమిళంలో మాత్రం శివ కార్తికేయన్ హీరోగా చేస్తున్న సినిమాను అమ్మడు ఓకే చేసింది. ఈ సినిమాను రాజ్ కమల్ ఇంటర్నేషనల్ బ్యానర్ లో కమల్ హాసన్ నిర్మిస్తున్నారు.

# 'హరిహర వీరమల్లు' పరిస్థితేంటి ?





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ – క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ సినిమా 'హరిహర వీరమల్లు'. ఈ సినిమా నుంచి అప్ డేట్ కోసం పవన్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ ఈ సినిమా షూటింగ్ కి బ్రేక్ పడింది. నిజానికి ఈ నెలలో ఈ చిత్రం కొత్త షెడ్యూల్ ను స్టార్ట్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ, పవన్ ఫుల్ బిజీ షెడ్యూల్స్ కారణంగా ఈ నెలలో కూడా ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ కాలేదు. ఇప్పుడున్న సమాచారం ప్రకారం జూన్ నెలలో హరిహర వీరమల్లు కొత్త షెడ్యూల్ స్టార్ట్ అవుతుంది అని అంటున్నారు. ఈ కొత్త షెడ్యూల్ లో యాక్షన్ సీక్వెన్స్ ను షూట్ చేయబోతున్నారు. సినిమాలో ఇంటర్వెల్ కి ముందు వచ్చే ఈ యాక్షన్ సీక్వెన్స్.. సినిమా మొత్తంలోనే హైలైట్ గా ఉంటుందట. అందుకే, ఈ షెడ్యూల్ కి ఎక్కువ డేట్స్ పట్టేలా ఉంది. కాగా మొఘల్ కాలం నాటి ఫిక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాలో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఓ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే ఈ మూవీలో హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటిస్తోంది. ఈ సినిమాని పాన్ ఇండియా సినిమాగా తీసుకురానున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత ఏ ఎం రత్నం ఈ సినిమాని భారీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం పవన్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరీ ఈ సినిమా ఎలా ఉండబోతుందో చూడాలి.

# 'వి-మెగా పిక్చర్స్' అంతకు మించి దిగదా?




మెగాపవర్ స్టార్ రామ్ చరణ్– యూవీ క్రియేషన్స్ విక్రమ్ రెడ్డి వి మెగా పిక్చర్స్ అనే కొత్త నిర్మాణ సంస్థని స్థాపించిన సంగతి తెలిసిందే. ఈ బ్యానర్లో కొత్త వాళ్లతో సినిమాలు చేయడం..ఔత్సాహికుల్ని ప్రోత్సహిం చడం కోసం ఈ సంస్థ స్థాపించినట్లు రామ్ చరణ్ మాటల సందర్భంలో అన్నారు. కానీ మాటలకు.. బయట పనులకు చాలా వ్యత్యాసమే కనిపిస్తుందని అప్పుడే విమర్శలు మొదలయ్యాయి. తొలి సినిమా ముందు అఖిల్ తో అన్నారు. అదిపోయాక నిఖిల్ వచ్చాడు. చివరిగా అతన్నే హీరోగా పెట్టుకుని తొలి సినిమా మొదలు పెడుతున్నారు. చరణ్..విక్రమ్ కి తోడుగా అభిషేక్ అగ్వర్వాల్ కూడా తోడవుతున్నాడు. మరి ఇది చిన్న సినిమా అవుతుం దా? నిఖిల్ పాన్ ఇండియా హీరో. 'కార్తికేయ–2'తో అతనేంటే అందరికీ తెలిసి పోయాడు. దీంతో ఈ సంస్థ ఎదిగిన హీరోల్ని మరింత పాపులర్ చేయడానికి ఏర్పాటు చేసారా? లేక కొత్త వాళ్లని పైకి లేపడానికా? అన్న సందేహం రాకమానదు. టైర్–2 హీరోలతో సినిమాలు నిర్మించేందుకే 'వి మెగా పిక్చర్స్' ఏర్పాటైందని ఓ సెక్షన్ ఆడియన్స్ అప్పుడే అంచనాకి వచ్చేస్తున్నారు. ఈ సినిమా అయిన తర్వాత అకిల్ తోనో...పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో నో మరో సినిమా అంటున్నారు. అది కూడా జరిగితే వి మెగా పిక్చర్స్ ప్లానింగ్ ఏంటన్నది ఓ క్లారిటీ వచ్చేస్తుంది. పేరు కొత్త వాళ్లతోనూ ...సినిమాలు చేయడం పాత హీరోలతోనా? అన్న విమర్శలు మూటగట్టుకోక తప్పదు. నిజానికి చరణ్ బ్యానర్ ఏర్పాటు చేస్తున్నాడు అనగానే కొత్త వాళ్లకోసమేనని అంతా సంతోషించారు. ప్రతిభావంతుల్ని గుర్తించి అవకాశాలి స్తారని ఆశించారు. కానీ ఇక్కడ కొత్త అనే టాపిక్ ఎక్కడా వినిపించడం లేదు. దిల్ రాజు..సురేష్ బాబు లాంటి వారు తమ పెద్ద బ్యానర్లలోనే కొత్త వాళ్లకి అవకాశాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. దర్శకులు.. నటులు..సాంకేతిక నిపుణుల్ని తమ సంస్థల ద్వారా ఎలాంటి సిఫార్స్ లేకుండా తీసుకుంటున్నారు. అలాంటిది రామ్ చరణ్ వాళ్లకు మించి చేయగల్గాలి. కానీ ఈ సన్నివేశం ప్రస్తుతానకైతే దరిదాపుల్లో ఎక్కడా కనిపించడం లేదు. మరి వి మెగా పిక్చర్స్ లెక్క ఏంటన్నది తెలియాలి.

# ఆదిపురుష్ నుంచి రాం సీతా రాం !




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ఓం రౌత్ దర్శకత్వంలో వస్తోన్న భారీ పాన్ ఇండియా సినిమా "ఆదిపురుష్". మైథలాజికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుంది. జూన్ 16న విడుదల కానున్న ఈ చిత్రంపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి 'రాం సీతా రాం వీడియో పాటను విడుదల అయింది. 'నువ్వు రాజకుమారివి జానకి.. నువ్వు ఉండాల్సింది రాజభవనంలో' అని సీత పాత్రధారి కృతీ సనన్‌కు ప్రభాస్ చెబితే.. 'నా రాఘవ ఎక్కడుంటే అదే నా రాజమందిరం.. మీ నీడైనా మిమ్మల్ని వదిలివెళుందేమో.. ఈ జానకి వెళ్లదు' అని ఆమె సమాధానంగా చెబుతుంది. 'ఆదియు అంతము రాముడిలోనే.. మా అనుబంధం రాముడితోనే' అంటూ మొదలైన పాటలో రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యం చాలా బాగుంది.

# మేమ్ ఫేమస్.. 3 రోజుల్లోనే అన్ని కోట్లు

తెలుగులో కొంత కాలంగా యూత్ఫుల్ కామెడీ ఎంటర్టైనర్లు పెద్దగా రావడం లేదు. దీంతో ఇలాంటి చిత్రాల కోసం ప్రేక్షకులు వేయి కళ్లతో వేచి చూస్తున్నారు. ఇలాంటి తరుణంలోనే తాజాగా ఆడియెన్స్ ముందుకు వచ్చిన క్రేజీ మూవీనే 'మేమ్ ఫేమస్'. సుమంత్ ప్రభాస్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మే 26వ తేదీన ఎంతో గ్రాండ్గా విడుదల అయింది. తెలంగాణలోని పల్లెటూరి బ్యాగ్రౌండ్తో రూపొందిన 'మేమ్ ఫేమస్' మూవీ విడుదలకు ముందే భారీ స్థాయిలో అంచనాలను ఏర్పరచుకుంది. అందుకు అనుగుణంగానే దీనికి ప్రీమియర్ షోల నుంచే మంచి టాక్ వచ్చింది. దీంతో మొదటి రోజే ఈ సినిమా రూ. 1.10 కోట్లు గ్రాస్ను వసూలు చేసి సత్తా చాటుకుంది. ఆ తర్వాత కూడా ఇదే ఊపును కొనసాగిం చిందనే చెప్పుకోవాలి. మొదటి రోజే మంచి వసూళ్లను రాబట్టిన సుమంత్ ప్రభాస్ 'మేమ్ ఫేమస్' మూవీ.. రెండు మూడు రోజుల్లోనూ ఎవరూ ఊహించని విధంగా హోల్డ్ చేసింది. ఫలితంగా శని ఆదివారాల్లోనూ అద్భుతమైన కలెక్షన్లను వసూలు చేసింది. ఇలా ఈ సినిమా మూడు రోజుల్లోనే ఏకంగా రూ. 3.10 కోట్లు గ్రాస్ను రాబట్టి సత్తా చాటుకుంది. దీనిపై చిత్ర యూనిట్ ఫుల్ ఖుషీగా ఉందనే చెప్పాలి. క్రేజీ కాన్సెప్టుతో వచ్చిన 'మేమ్ ఫేమస్' మూవీకి వీకెండ్లో అత్యధిక వసూళ్లు దక్కాయి. ఇదే విధంగా వీక్ డేస్లో కూడా ఈ సినిమా ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే ఛాన్స్ ఉందని చిత్ర యూనిట్ ఆశాభావంతో ఉంది. ఇదే కంటిన్యూ అయితే ఈ చిత్రం మరో రెండు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ టార్గెట్ను కూడా చేరుకుని క్లీన్ హిట్గా నిలుస్తుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. సుమంత్ ప్రభాస్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన 'మేమ్ ఫేమస్' మూవీలో మణి ఏగుర్ల మౌర్య చౌదరి సార్య సిరి రాసి అంజి తదితరులు కీలక పాత్రలను పోషించారు. ఈ సినిమాను చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ బ్యానర్పై అనురాగ్ రెడ్డి శరత్ చంద్రు మనోహరన్లు నిర్మించారు. దీనికి కల్యాణ్ మాణిక్ సంగీతం ఇచ్చారు.







Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com